**రిపోర్టర్లు కావలెను...**

నిత్య నూతనంగా వెలుగుతూ సంచలన వార్తా కథనాలతో ముందుకు సాగుతున్న నేటి ప్రభాత సూర్య దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో అంకిత భావంతో పనిచేసే రిపోర్టర్లు కావలెను ఆసక్తి కలిగిన వారు క్రింది ఉన్న నంబర్ కి సంప్రదించగలరు

సంప్రదించవలసిన వారు

9100900931, 9100900918

గమనిక :వాట్సాప్ లో బయోడేటా పంపగలరు

నేటి

# ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784

ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 26 ఎడిటర్ : పోలగోని రాజేష్ పేజిలు : 8, వెల రూ. 4, /- శుక్రవారం - 27 - జూన్ - 2025

## కోట్లాది భారతీయుల ఆశలు మోస్తున్నా..
## అంతరిక్షం నుంచి శుభాంశు శుక్లా లైవ్‌కాల్

ఢిల్లీ: భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ పైలట్, వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షయానం విజయవంతంగా కొనసాగుతోంది. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా నింగిలోకి దూసుకెళ్లిన ఆయన ప్రస్తుతం భూకక్ష్యలో పరిభ్రమిస్తున్నారు. నేటి సాయంత్రం నాటికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో అంతరిక్షం నుంచి ఆయన లైవ్‌కాల్‌లో మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకున్నారు.




## అహ్మదాబాద్ విమాన ప్రమాదం
## బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటా డౌన్‌లోడ్




ఢిల్లీ: అహ్మదాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి చెందిన బ్లాక్‌బాక్స్‌లలోని సమాచారాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విజయవంతంగా డౌన్‌లోడ్ చేసింది. ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

## అనంత విశ్వంలో కొత్త గ్రహాన్ని గుర్తించిన నాసా

**జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తో తొలి కొత్త గ్రహం ఆవిష్కరణ**

**టీడబ్ల్యూఏ 7బి గా పేరు, అత్యంత తక్కువ బరువున్న గ్రహం ఇది**




ఢిల్లీ: అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తూ, నాసాకు చెందిన ప్రఖ్యాత జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (జేమ్స్ వెబ్) ఒక చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. సౌర కుటుంబం వెలుపల గ్రహాలపై పరిశోధనలు ప్రారంభించిన మూడేళ్ల అనంతరం, తొలిసారిగా ఓ సరికొత్త గ్రహాన్ని స్వయంగా గుర్తించి,




## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

- పాత, కొత్త మెడికల్ బిల్లులకు మొత్తం.. రూ.180 కోట్లు విడుదల
- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26.519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం

## కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు

- సీఎం రేవంత్ రెడ్డికి 'అవినీతి చక్రవర్తి' బిరుదు ఇస్తున్నామని ప్రకటన
- ఏడాదిన్నరలోనే 2 లక్షల కోట్ల అప్పు.. ఆ డబ్బు ఏంచేశారని నిలదీసిన ఎమ్మెల్సీ
- చంద్రబాబు, రేవంత్ రెడ్డిల భేటీ తర్వాతే బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఆరోపణ




హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని, ఇందుకోసం ఆయన అప్పులు చేశారని, ఆ అప్పులను తన హయాంలోనేతిరిగి చెల్లించారని ఆమె తెలిపారు. ఈ రోజు ఉదయం జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల మేర

# ఇరాన్‌పై అమెరికా దాడులు..
# సోనియాగాంధీ స్పందన

- ఇరాన్‌పై అమెరికా దాడులను తీవ్రంగా ఖండించిన సోనియా గాంధీ
- ఈ చర్య ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం
- గాజాలో ఇజ్రాయెల్ చర్యలతో ఈ దాడిని పోల్చిన కాంగ్రెస్ నేత
- భారత్ మౌనం ఆందోళనకరమని, బాధాకరమని వ్యాఖ్య
- ట్రంప్ విధానాల్లో మార్పు నిరాశపరిచిందని విమర్శ




ఢిల్లీ: ఇరాన్‌పై అమెరికా జరిపిన దాడుల పట్ల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భూభాగంపై జరిగిన ఈ బాంబు దాడులను, ప్రణాళికాబద్ధమైన హత్యలను భారత జాతీయ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందని ఆమె స్పష్టం చేశారు. అమెరికా దాడులు యుద్ధాన్ని మరింత రెచ్చగొట్టే ప్రమాదం ఉందని సోనియా గాంధీ హెచ్చరించారు. ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ తీసుకున్న అమానవీయ చర్యలతో ఈ సైనిక చర్యను పోలుస్తూ, అక్కడ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకున్నట్లే, ఇరాన్‌లోని ఈ దాడి కూడా సాధారణ ప్రజల జీవితాలను, ప్రాంతీయ స్థిరత్వాన్ని ప్రమాదంలో పడేస్తోందని ఆమె అన్నారు. ఇటువంటి హింసాత్మక చర్యలు మానవత్వానికి వ్యతిరేకం కావడమే కాకుండా, ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలను కూడా బలహీనపరుస్తాయని కాంగ్రెస్ నాయకురాలు నొక్కి చెప్పారు.

'ది హిందూ'లో సోనియా గాంధీ వ్యాసం

అంతకుముందు, సోనియా గాంధీ 'ది హిందూ' ఆంగ్ల దినపత్రికలో ఇరాన్‌పై దాడులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. తన వ్యాసంలో ఆమె అమెరికా, ఇజ్రాయెల్ విధానాలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తారు. ఇజ్రాయెల్ స్వయంగా అణ్వాయుధ శక్తిగా ఉన్నప్పుడు, అణ్వాయుధాలు లేని ఇరాన్‌ను నిరంతరం లక్ష్యంగా చేసుకోవడానికి నైతిక ప్రాతిపదిక ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇది ఇజ్రాయెల్ యొక్క 'ద్వంద్వ ప్రమాణం' అని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్య ప్రాంతీయ శాంతికి ప్రమాదం కలిగించడమే కాకుండా, అంతర్జాతీయ విశ్వాసం, సమతుల్యతను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని సోనియా గాంధీ అన్నారు.

భారత్ మౌనం ప్రమాదకరం.. ట్రంప్ యూ-టర్న్ నిరాశపరిచింది

ఇరాన్‌ఏళ్లుగాభారతదేశానికి విశ్వసనీయమైన, చారిత్రక మిత్రదేశమని, అటువంటి సమయంలో భారతదేశ మౌనం 'ఆందోళన, బాధ' రెండింటికీ కారణమని సోనియా గాంధీ తన వ్యాసంలో స్పష్టంగా రాశారు.

## ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం
## ఉమ్మడి ప్రకటనపై సంతకానికి రాజ్‌నాథ్ నిరాకరణ

- చైనాలో ఎస్సీఓ రక్షణ మంత్రుల భేటీలో కీలక పరిణామం
- ఉగ్రవాదంపై విభేదాలతో ఉమ్మడి ప్రకటనపై భారత్ సంతకానికి నిరాకరణ
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని విధానంగా వాడుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ విమర్శ
- పహల్గామ్ దాడిని ప్రస్తావించిన రక్షణ మంత్రి, పాక్‌కు పరోక్ష చురకలు




ఢిల్లీ: అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత




## తెలంగాణ పీజీఈసెట్ ఫలితాలు విడుదల


ఉత్తీర్ణత శాతం 90.72 శాతంగా నమోదైంది

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం కేసు : హైకోర్టులో విచారణ వాయిదా




- కేసు కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన రేవంత్
- లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై వ్యాఖ్యల వివాదం
- పీసీసీ అధ్యక్షుడి హోదాలో రాజకీయ ప్రసంగమేనన్న న్యాయవాది
- తదుపరి విచారణను జూలై 2కు వాయిదా వేసిన హైకోర్టు

## రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కల్యాణ్




- రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు
- కేంద్రం రూ.375 కోట్లతో రాష్ట్రంలో చేపట్టనున్న పర్యాటక ప్రాజెక్టులు
- ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని తిలకించిన షెకావత్, పవన్

# తిరుపతి,లేపాక్షిలో స్పేస్ సిటీలు




- స్పేస్ పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ
- 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల నిర్దేశం

అమరావతి: స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

మిగతా..2లో

## కూటమి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించింది




### ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం

### రాజ్యాంగ ఉల్లంఘనలంటూ ఆరోపణ

### ఖనిజ సంపద తాకట్టు, సంఘటిత నిధి ప్రైవేటుపరం అంటూ విమర్శలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను గాలికొదిలేసి, రాజ్యాంగ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిధుల సమీకరణ పద్ధతులపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. 2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ)




## క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
## మీ అభిప్రాయం తెలపండి

రేషన్ డిపోల వద్ద క్యూఆర్ కోడ్ పోస్టర్ల ఏర్పాటు

స్కాన్ చేసి సరుకులు, డీలర్లపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వొచ్చు

65 ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులకు ఇంటికే రేషన్ సౌకర్యం

ఈనెల 26 నుంచే జులై నెల సరుకుల పంపిణీ ప్రారంభం

నూతన విధానాలు వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# జనరల్ న్యూస్

శుక్రవారం - 27 - జూన్ - 2025

## కోట్లాది భారతీయుల ఆశలు మోస్తున్నా.. అంతరిక్షం నుంచి శుభాంశు శుక్లా లైవ్‌కాల్

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో అంతరిక్షం నుంచి ఆయన లైవ్‌కాల్‌లో మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం అద్భుతంగా ఉందని, భారరహిత స్థితిలో నడవడం వంటివి చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నానని ఆయన తెలిపారు. భారత కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం 12:01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి శుభాంశు శుక్లా సహా మొత్తం నలుగురు వ్యోమగాముల బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరిన విషయం తెలిసిందే. ఈ వ్యోమనౌక ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. ఈ బృందం అక్కడ 14 రోజుల పాటు ఉండి పలు కీలక పరిశోధనలు చేపట్టనుంది. దాదాపు 41 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒక భారతీయుడు అంతరిక్షంలోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. అంతరిక్షం నుంచి లైవ్‌కాల్‌లో శుభాంశు శుక్లా మాట్లాడుతూ... "అంతరిక్షం నుంచి అందరికీ నా నమస్కారాలు. తోటి వ్యోమగాములతో కలిసి ఇక్కడ ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఒక గొప్ప ప్రయాణం. 30 రోజుల క్వారంటైన్ అనంతరం ఇప్పుడు ఐఎస్ఎస్‌కు చేరుకోబోతున్నాం. ఈ ప్రయాణంలో నాకు అన్ని విధాలా సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. తమతో పాటు 'జాయ్' అనే ఒక బేబీ హంస బొమ్మను కూడా తీసుకెళ్తున్నామని, భారతీయ సంప్రదాయంలో హంస విజ్ఞానానికి ప్రతీక అని ఆయన వివరించారు. దాదాపు 15 నిమిషాల పాటు సాగిన ఈ లైవ్‌కాల్‌లో శుభాంశు తన అనుభూతులను వివరిస్తూ... "భారరహిత స్థితికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నాను. అంతరిక్షంలో ఎలా నడవాలి? ఎలా ఆహారం తీసుకోవాలి? వంటి విషయాలను ఒక చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నాను. ఇక్కడ గడిపే ప్రతీ క్షణాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నాను. నా భుజంపై మన మువ్వన్నెల పతాకం ఉంది. అది చూసినప్పుడల్లా ఈ ప్రయాణంలో నేను ఒంటరిని కానని, కోట్లాది మంది భారతీయులు నాకు తోడుగా ఉన్నారనే ధైర్యం కలుగుతుంది. రోదసీయానంలో నాది ఒక చిన్న అడుగే కావచ్చు, కానీ భారత మానవ సహిత అంతరిక్ష యాత్రలకు ఇది ఒక ఘనమైన ముందడుగు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వీలైనంత ఎక్కువ సమయం గడపాలని, నా అనుభవాలను మీ అందరితో పంచుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని శుభాంశు శుక్లా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటా డౌన్‌లోడ్



మొదటి పేజి తరువాయి

ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ డేటా విశ్లేషణ ద్వారా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయడానికి వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానంలోని 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒక్కరు మినహా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానం ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అక్కడ కూడా పలువురు మరణించారు. గుజరాత్ ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 270 దాటింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు జూన్ 13న ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అదే రోజున ప్రమాద స్థలంలో విమానం యొక్క పైకప్పు భాగంలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్)లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, ఈ బ్లాక్‌బాక్స్‌లను అత్యంత భద్రత నడుమ ఢిల్లీలోని ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. పౌర విమానయాన శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జూన్ 24 నుంచి ఏఏఐబీ సాంకేతిక బృందం బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటాను వెలికితీసే ప్రక్రియను ప్రారంభించింది. "విమానం ముందు భాగంలో ఉండే బ్లాక్‌బాక్స్ నుంచి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్ (సీపీఎం)ను సురక్షితంగా వేరు చేశాం. జూన్ 25న మెమొరీ మాడ్యూల్‌ను విజయవంతంగా యాక్సెస్ చేసి, అందులోని డేటాను ఏఏఐబీ ల్యాబ్‌లో డౌన్‌లోడ్ చేయడం జరిగింది" అని మంత్రిత్వ శాఖ వివరించింది. ప్రస్తుతం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, ఫ్లైట్ డేటా రికార్డర్‌లలోని సమాచారం విశ్లేషణ కొనసాగుతోందని, ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాద సమయంలో అసలేం జరిగిందో స్పష్టంగా తెలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు ఈ విశ్లేషణ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని పౌర విమానయాన శాఖ తమ ప్రకటనలో పేర్కొంది.

## తెలంగాణ పీజీఈసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్: కూకట్‌పల్లి జేఎన్‌టీయూహెచ్‌లో పీజీఈసెట్ ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి, వీసీ కిషన్ కుమార్ రెడ్డి, కన్వీనర్ అరుణ కుమారి విడుదల చేశారు. 25, 335 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 22,983 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ నెల 16 నుంచి 19 వరకు పరీక్షలు జరిగాయి. ఉత్తీర్ణత శాతం 90.72 శాతంగా నమోదైంది. ఆర్కిటెక్చర్ ప్లానింగ్ విభాగంలో తురియా దీక్షిత్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో శివ చరణ్, బయో మెడికల్ ఇంజినీరింగ్‌లో హరిణి, బయో టెక్నాలజీలో తనుజా, సివిల్ ఇంజినీరింగ్‌లో వెంకటేష్, కెమికల్ ఇంజినీరింగ్‌లో అశుతోష్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో షభిస్తా, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో శివ ప్రసాద్ మొదటి ర్యాంక్‌లు సాధించారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో మహేష్, ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో చంద్రసేన్, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్‌లో ఉజ్వల, ఫుడ్ టెక్నాలజీలో నిఖిల్ కుమార్, జియో ఇంజినీరింగ్ జియో ఇన్ఫార్మటిక్స్‌లో డిలైట్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో సతీష్, మైనింగ్ ఇంజినీరింగ్ లో అనిల్, మెటాలర్జికల్ ఇంజినీరింగ్‌లో శ్రీ హర్షిణి, నానో టెక్నాలజీలో సాయి కృష్ణ, ఫార్మసీలో షేక్ అర్షియా కౌనేను, టెక్స్‌టైల్స్ టెక్నాలజీలో వర్ష మొదటి ర్యాంక్‌లు సాధించారు.

## అనంత విశ్వంలో కొత్త గ్రహాన్ని గుర్తించిన నాసా

మొదటి పేజి తరువాయి

సౌర కుటుంబం వెలుపల గ్రహాలపై పరిశోధనలు ప్రారంభించిన మూడేళ్ల అనంతరం, తొలిసారిగా ఓ సరికొత్త గ్రహాన్ని స్వయంగా గుర్తించి, ఖగోళ శాస్త్రంలో తనదైన ముద్ర వేసింది.

బుల్లి గ్రహం 'టీడబ్ల్యూఏ 7బి' ఆవిష్కరణ

జేమ్స్ వెబ్ ద్వారా ఆవిష్కృతమైన ఈ నూతన గ్రహానికి శాస్త్రవేత్తలు 'టీడబ్ల్యూఏ 7బి' అని నామకరణం చేశారు. ఇప్పటివరకు ప్రత్యక్షంగా చిత్రీకరించిన పరాయి గ్రహాల్లో ఇదే అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగినది కావడం గమనార్హం. దీని బరువు మన సౌర కుటుంబంలోని గురు గ్రహంతో పోలిస్తే కేవలం 0.3 రెట్లు (భూమి కన్నా సుమారు 100 రెట్లు ఎక్కువ) మాత్రమే ఉంటుందని, గతంలో కనుగొన్న ఇలాంటి గ్రహాల కన్నా ఇది పది రెట్లు తేలికైనదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ బుల్లి గ్రహం, భూమి నుంచి సుమారు 111 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'సీఈ యాంట్లియే' (టీడబ్ల్యూఏ 7) అనే అతి పిన్న వయసు నక్షత్రం చుట్టూ పరిభ్రమిస్తోంది. ఈ నక్షత్రం వయసు కేవలం 64 లక్షల సంవత్సరాలు మాత్రమే.

ఇన్‌ఫ్రారెడ్ కెమెరాల మాయాజాలం

'టీడబ్ల్యూఏ 7బి' గ్రహాన్ని దాని మాతృ నక్షత్రమైన సీఈ యాంట్లియే చుట్టూ ఆవరించి ఉన్న ధూళి, శిథిలాల వలయంలో జేమ్స్ వెబ్ అత్యంత చాకచక్యంగా గుర్తించింది. టెలిస్కోప్‌లో అమర్చిన శక్తివంతమైన మిడ్-ఇన్‌ఫ్రారెడ్ ఇన్‌స్ట్రుమెంట్ (ఎంఐఆర్ఐ) మరియు దాని కరోనాగ్రాఫ్ ఈ ఆవిష్కరణలో కీలక పాత్ర పోషించాయి. కరోనాగ్రాఫ్ సహాయంతో నక్షత్రం నుంచి వెలువడే ప్రకాశవంతమైన కాంతిని నిరోధించి, దాని సమీపంలో పరిభ్రమిస్తున్న మసకబారిన గ్రహాన్ని విజయవంతంగా చిత్రీకరించారు. ధూళి వలయంలోని ఖాళీ ప్రదేశంలో ఈ గ్రహం ఉనికిని కనుగొనడం విశేషం.

గ్రహాల ఏర్పాటుపై నూతన వెలుగులు

ఈ ఆవిష్కరణ గ్రహాల ఏర్పాటు, పరిణామ క్రమంపై ఇప్పటికే ఉన్న సిద్ధాంతాలకు మరిన్ని కీలక ఆధారాలను అందిస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా, యువ నక్షత్రాల చుట్టూ గ్రహాలు ఎలా ఏర్పడతాయో అర్థం చేసుకోవడానికి 'టీడబ్ల్యూఏ 7బి' ఒక ముఖ్యమైన కేస్ స్టడీగా ఉపయోగపడుతుంది. అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగిన గ్రహాలను కూడా గుర్తించగల జేమ్స్ వెబ్ అమోఘమైన సామర్థ్యం, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన ఆవిష్కరణలకు బాటలు వేస్తుందని పరిశోధకులు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశోధన ద్వారా గ్రహాలు, వాటి చుట్టూ ఉండే ధూళి వలయాల మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు వీలు కలుగుతుంది.

## కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల మేర అప్పు చేసిందని కవిత ఆరోపించారు. ఇంత భారీగా అప్పులు చేసినా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మరి ఆ డబ్బంతా ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ జరిగిన తర్వాతే ఏపీలోని బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని కవిత ఆరోపించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు భయపడి బనకచర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ బిర్యానీ తినిపించి బనకచర్ల నీళ్లను చంద్రబాబుకు అప్పగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గతంలోనే "ఆంధ్రా బిర్యానీ" గురించి చెప్పారని గుర్తుచేశారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మెగా కంపెనీకి లబ్ధి చేకూర్చేందుకే దీనిని నిర్మిస్తున్నారని కవిత మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆంధ్రాలో మేధావులు కూడా సమావేశమయ్యారని కవిత తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి "అవినీతి చక్రవర్తి" అనే బిరుదు ఇస్తున్నామని, ఆయన అవినీతిపై జాగృతి ఆధ్వర్యంలో ఒక బుక్‌లెట్ ప్రచురించి రాష్ట్రవ్యాప్తంగా పంచుతామని కవిత ప్రకటించారు. 18 నెలల పాలనలో రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము తెచ్చిన అప్పులతో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కడుతున్నామని సీఎం అంటున్నారని, కానీ రెండు లక్షల కోట్లు అప్పు చేసినా పింఛన్లు, మహాలక్ష్మి పథకం సరిగా అమలు కావడం లేదని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఈసీ వద్ద అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కట్టారని, ఆ అప్పులను తిరిగి చెల్లించారని, ఆర్ఈసీ సంస్థ కేసీఆర్ ప్రభుత్వానికి 'ఏ' గ్రేడ్ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఈసీకి కట్టాల్సిన రూ.1,320 కోట్లను జూన్ 28 లోపు చెల్లించాలని, లేకపోతే రాష్ట్రాన్ని డిఫాల్ట్‌గా ప్రకటిస్తామని ఆర్ఈసీ లేఖ రాసిందని కవిత పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రగతి అజెండా నుంచి పోలవరం ప్రాజెక్టు చర్చను తొలగించిందని కవిత విమర్శించారు. భద్రాచలం రాముడు ముంపునకు గురవుతున్నా, తెలంగాణలోని 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని దుయ్యబట్టారు. భద్రాచలం వద్ద ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మెగా, పొంగులేటి కంపెనీలు దక్కించుకున్నాయని, పనులు ప్రారంభం కాకముందే ఆ కంపెనీలకు అడ్వాన్స్‌లు చెల్లించారని ఆమె ఆరోపించారు.

## ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం ఉమ్మడి ప్రకటనపై సంతకానికి రాజ్‌నాథ్ నిరాకరణ

మొదటి పేజి తరువాయి

ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది. సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు" అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు. ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం కేసు హైకోర్టులో విచారణ వాయిదా

హైదరాబాద్: ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రకటించింది. గత లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి బీజేపీ పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వాసం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధుల కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో, కింది కోర్టులో తనపై నమోదైన కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రసంగించారని, అది కేవలం రాజకీయపరమైన ప్రసంగం మాత్రమేనని కోర్టుకు తెలిపారు. ఈ వ్యాఖ్యలను వ్యక్తిగత దూషణగా పరిగణించరాదని, అందువల్ల ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేసింది.

## ఇరాన్‌పై అమెరికా దాడులు.. సోనియాగాంధీ స్పందన

మొదటి పేజి తరువాయి



భారతదేశ మౌనం 'ఆందోళన, బాధ' రెండింటికీ కారణమని సోనియా గాంధీ తన వ్యాసంలో స్పష్టంగా రాశారు. గాజాలో జరిగిన విధ్వంసంపైనా, ఇప్పుడు ఇరాన్‌లో జరుగుతున్న దానిపైనా భారతదేశం బాధ్యతాయుతమైన, స్పష్టమైన, ధైర్యమైన గొంతుతో మాట్లాడాలని ఆమె అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై కూడా ఆమె తీవ్రమైన వ్యాఖ్య చేశారు. ట్రంప్ స్వయంగా అమెరికా 'అంతులేని యుద్ధాలు', 'సైనిక-పారిశ్రామిక లాబీ'ని విమర్శించేవారని, కానీ ఇప్పుడు ఆయనా అదే మార్గంలో వెళ్తున్నారని రాశారు. ఇరాక్‌పై దాడి 'తప్పుడు ఆరోపణల' ఆధారంగా జరిగిందని, అక్కడ సామూహిక విధ్వంసక ఆయుధాలు ఉన్నాయని చెప్పారని, అవి ఎన్నడూ కనుగొనబడలేదని ట్రంప్ స్వయంగా చాలాసార్లు చెప్పిన విషయాన్ని కూడా ఆమె గుర్తుచేశారు. ఇటువంటి హింసాత్మక చర్యలు ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకురాలు ఉద్ఘాటించారు.

# తిరుపతి,లేపాక్షిలో స్పేస్ సిటీలు

మొదటి పేజి తరువాయి



ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు

స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

లేపాక్షిలో టెక్నాలజీ స్పేస్ సిటీ

రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

తిరుపతిలో మాన్యుఫాక్చరింగ్ స్పేస్ సిటీ

తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి - శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికల్, శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

# కూటమి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించింది




2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రెండో విడత నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీలు లేదా బాండ్లు) జారీని పూర్తి చేసిందని, 9.30 శాతం అధిక వడ్డీ (కూపన్) రేటుకు రూ. 5,526 కోట్లు సమీకరించిందని జగన్ తెలిపారు. దీంతో మొత్తం బాండ్ల విలువ రూ. 9,000 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఈ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను ప్రభుత్వ రెవెన్యూ వ్యయాల కోసం వినియోగిస్తున్నారని స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా విస్మరించి, అపూర్వమైన రీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంఘటిత నిధిని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని జగన్ దుయ్యబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వారా డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు జారీ చేసి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండానే ప్రైవేటు వ్యక్తులు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. ఎన్‌సీడీ బాండ్లకు అదనపు హామీగా, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అయిన ఖనిజ సంపదను కేవలం రూ. 9,000 కోట్ల బాండ్ల కోసం తాకట్టు పెట్టిందని జగన్ విమర్శించారు. రాష్ట్ర సంఘటిత నిధికి ఇలా ప్రైవేటు వ్యక్తులకు అనుమతి ఇవ్వడం, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం చూస్తుంటే, ఈ బాండ్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే రాష్ట్ర అభివృద్ధి రుణాల (ఎస్‌డీఎల్) కంటే ఎక్కువ సురక్షితమైనవిగా భావించాలా? అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ, ఏపీఎండీసీ బాండ్లను 9.30 శాతం అధిక వడ్డీ రేటుకు జారీ చేశారని, ఇది ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి రుణాలపై ఉన్న వడ్డీ రేటు కంటే 2.60 శాతం ఎక్కువని జగన్ తెలిపారు. ఈ అధిక వడ్డీ రేటు కారణంగా ఏపీఎండీసీపై ఏటా అదనంగా రూ. 235 కోట్ల భారం పడుతుందని, ఈ బాండ్ల కాలపరిమితి పదేళ్లుగా ఉందని తెలిసిందని అన్నారు. ఈ అదనపు భారం వల్ల లబ్ధి పొందింది ఎవరో ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ ఎన్‌సీడీల జారీతో, టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 13 నెలల కాలంలో సమీకరించిన బడ్జెట్, ఆఫ్-బడ్జెట్ రుణాలు, గత ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకున్న రుణాల్లో 50 శాతానికి పైగా ఉన్నాయని జగన్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ప్రభుత్వ రుణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పారదర్శకత పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కల్యాణ్

అమరావతి: రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గోదావరి తీర ప్రాంత అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని గజేంద్ర సింగ్ షెకావత్, పవన్ కల్యాణ్ తిలకించారు. అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. వీరితో పాటు కూటమి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా హాజరయ్యారు. అలాగే, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.



## క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ అభిప్రాయం తెలపండి



అమరావతి: రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా వినియోగదారుల అభిప్రాయాలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రేషన్ డిపోల వద్ద క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

క్యూఆర్ కోడ్‌తో నేరుగా మీ స్పందన

రేషన్ కార్డుదారులు తమ స్మార్ట్‌ఫోన్లతో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఒక వెబ్ ఫారమ్‌లోకి ప్రవేశిస్తారని మంత్రి నాదెండ్ల వివరించారు. ఈ ఫారమ్‌లో ఆ నెల రేషన్ సరుకులు అందుకున్నారా? లేదా? సరుకుల నాణ్యత ఎలా ఉంది? తూకంలో ఏమైనా తేడాలున్నాయా? రేషన్ డీలర్ ప్రవర్తన, ఏవైనా అధిక ధరలు వసూలు చేశారా? వంటి ప్రశ్నలకు "అవును" లేదా "కాదు" అనే సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులు నమోదు చేసే ఈ వివరాలు, అభిప్రాయాలు నేరుగా ఉన్నతాధికారులకు చేరుతాయని, దీనివల్ల సమస్యలున్న చోట తక్షణమే చర్యలు తీసుకునేందుకు వీలు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారానే పౌర సేవలను మరింత మెరుగుపరచాలన్నది మా ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం

మరో కీలక నిర్ణయంగా 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఇవాళ్టి నుంచే ప్రారంభించినట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరికి ఐదు రోజుల ముందుగానే రేషన్ అందజేయనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా జులై నెలకు సంబంధించిన రేషన్ సరుకుల పంపిణీని కూడా నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. గతంలో ఇంటింటికీ రేషన్ పేరిట మొబైల్ యూనిట్ల ద్వారా జరిగిన పంపిణీ విధానంతో పోలిస్తే, ప్రస్తుతం రేషన్ డిపోల ద్వారా జరుగుతున్న పంపిణీ వ్యవస్థ మెరుగైన ఫలితాలను ఇస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు. "ప్రజల అభిప్రాయాలే మాకు మార్గదర్శకం. ఈ నూతన వ్యవస్థలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, సేవలను మరింత మెరుగుపరిచేందుకు సహకరించాలి" అని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విధానాల ద్వారా పంపిణీ వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

సంపాదకీయం

## ఆనందమే జీవిత మకరందం

## (విశ్లేషణ)

సంతోషమే సగం బలం అని పెద్దలు అన్నారు గానీ.. నిజానికి సంపూర్ణ బలం. మనిషిలో సంతోషానికి సూచిక చిరునవ్వే. ఆ నవ్వు రావాలంటే సంతోషంగా ఉండాలి. నేటి ఆధునిక యుగంలో ఇది మనిషి నుండి రోజురోజుకు దూరమైపోతుంది. దీంతో మనిషి తీవ్ర ఒత్తిడికిలోనై అనేక అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటూ తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో సంతోషం ప్రాముఖ్యతను గుర్తించిన మొదటి దేశం భూటాన్. 1970 వ సంవత్సరం నుంచే సంతోష సూచే నిజమైన ఆరోగ్య సూచని ప్రపంచానికి చాటింది. ఇక్కడ 'జాతీయ ఆదాయం' కన్నా 'జాతీయ సంతోషానికీ' అధిక ప్రాధాన్యత ఇస్తారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని 2013 నుంచి ఐక్యరాజ్య సమితి సంతోషం ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేస్తూ, ప్రజల జీవన విధానంలో మార్పు తేవడానికి ప్రతియేటా మార్చి 20వ తేదీన అంతర్జాతీయ సంతోష దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఈ ఏడాది 'సంరక్షణ, భాగస్వామ్యం' అనే ఇతివృత్తంతో ఈ రోజు నిర్వహించుకుంటున్నాం. ప్రపంచాన్ని సంతోషకరమైన ప్రదేశంగా మార్చడంలో దయ, కరుణ దాతృత్వం ప్రాముఖ్యతను ఈ ఇతివృత్తం నొక్కిచెబుతుంది. ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొస్తూ, ఆనందాన్ని నింపడానికి ఐక్యరాజ్యసమితి 2015 వ సంవత్సరంలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' ను కూడా నిర్దేశించింది. వాటి ముఖ్య లక్ష్యం కూడా మానవుడు సంతోషం, శ్రేయస్సుతో బతకడమే. పేదరికం అంతం చేయడం, అంతరాలను తగ్గించడం, భూగోళాన్ని రక్షించడం లాంటి మూడు సార్వత్రిక లక్ష్యాలను ప్రపంచ దేశాల ముందుంచింది. మనిషి సంతోషంగా ఉండడం వలన అనేక ప్రయోజనాలున్నాయి.సానుకూల దృక్పథం పెరిగి, సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలం. ఆనందంగా ఉండేవాళ్లలో ఆత్మవిశ్వాసం అధిక స్థాయిలో ఉంటుంది. కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని అనేక శాస్త్రీయ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. దేశఆర్థికాభివృద్ధితో పాటు అనేక ఇతర అంశాలు ప్రజల సంతోషంపై ప్రభావం చూపుతాయని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో 'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి సొల్యూషన్ నెట్‌వర్క్' ఆధ్వర్యంలో 'స్థూల జాతీయ ఆనందం' ఆధారంగా 'ప్రపంచ సంతోష సూచి' ని కూడా ప్రతియేటా గణించడం జరుగుతుంది. దీనిలో ఆదాయం, ప్రజల ఆరోగ్యజీవనం, సామాజిక మద్దతు, స్వేచ్ఛ, నమ్మకం, ఔదార్యం, తక్కువ అవినీతి తదితర అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారు.ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది 146 దేశాలతో కూడిన సంతోష సూచిలో ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్ లాండ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. భారతదేశం 126వ స్థానంతో అతి తక్కువ సంతోషకరమైన దేశాలలో ఒకటిగా ఉంది. చైనా (60), నేపాల్ (93), పాకిస్తాన్ (108), మయన్మార్ (118) వంటి పొరుగు దేశాలు సైతం సంతోషంలో మనకంటే ముందున్నాయి. పరిమిత ఆనందం ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతూ మానవ వనరుల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆర్థిక, సామాజిక జీవితంలో మార్పు తీసుకొస్తూ, ఆనందాన్ని నింపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. ప్రజలు సైతం ఆనందమయ జీవితం దిశగా ముందుకెళ్లాలి. భూగోళంపై మనిషి ఆనందానికి మించిన మందు లేదు. మనిషి సంతోషాన్ని డబ్బుతో ముడిపెడుతూ రోజురోజుకు నిరాశ, నిస్పృహల్లో జారుకుంటున్నాడు. ఇంతేకాకుండా నిత్యం ఈర్ష్య, ద్వేషం, పగ, ప్రతీకారంతో సంఘర్షణాత్మక జీవితాన్ని గడుపుతున్నాడు. మరి సంతోషమే మనల్ని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంచగలదని మనస్తత్వ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మన సంతోషానికి, దుఃఖానికి మనమే కారణమని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలి. మనం నిత్యం కుటుంబం, సమాజంలో ఆనందంగా గడిపే ప్రయత్నం చేయాలి. లేదంటే భవిష్యత్తులో కృత్రిమ సంతోషం కొరకు 'లాఫింగ్ క్లబ్' లను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. జీవితమనే సుడిగుండాన్ని ఈదాలంటే సమస్యలనేవి ప్రతిఒక్కరికీ సర్వసాధారణం.మనిషి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్ళాలి. దీనికి విరుద్ధంగా కొందరు వ్యసనాలకు బానిస అయి కృత్రిమ ఆనందాన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మరింత ప్రమాదానికి దారి తీస్తుంది. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లతో ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే అలవాటును నేర్పించాలి. ఉన్నదాంట్లోనే ఆనందంగా గడిపే సంస్కృతి ప్రతి ఒక్కరిలో అలవడాలి. ప్రభుత్వ విధాన నిర్ణయాలు కూడా సంతోషానికి స్థానం కల్పించాలి. ఇవి ప్రజలను సాధికారత వైపు నడిపిస్తూ, సామాజిక ఉన్నతిని పెంపొందించే విధంగా ఉండాలి. ఉద్భవిస్తున్న నూతన వ్యాధులు ప్రజల సంతోషాన్ని ఆవిరి చేస్తున్నాయి. కావున ప్రజలు సైతం ఆరోగ్యం పట్ల స్పృహతో జీవిస్తూ ఆనందమైన జీవితాన్ని గడపాలి. సంతోషమే నిజమైన ఆస్తి అని, దాన్ని కాపాడుకోవడమే మన లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. చివరగా సంతోషంగా ఉంటే పోయేదేమీ లేదు%ౌ% బాధ తప్ప! అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

# ప్రతీకార సుంకాలతో.ఫార్మా పరిశ్రమకు దెబ్బే

### – మన సరఫరాలలో అధిక భాగం జనరిక్ మందులే
### – సుంకాలతో వాటి తయారీదారులకు మరింత నష్టం




న్యూఢిల్లీ: భారతీయ ఔషధాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో దేశంలోని మందుల తయారీదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం మన దేశం నుండి అమెరికాకు ఏటా తొమ్మిది బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఔషధాలు, వ్యాక్సిన్లు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ప్రతీకార సుంకాలు విధిస్తే తమపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సి న వ్యాపార వ్యూహాలపై ఔషధ తయారీ సంస్థలు సమీక్షలు జరుపుతున్నాయి. అమెరికాకు మందులు ఎగుమతి చేయడం ద్వారా తమ ఆదాయాలకు భారీగా గండి పడుతుందని దేశీయ ఫార్మా సంస్థలు అభిప్రాయప డుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా నుండి దిగుమతి అవుతున్న మందులపై సుంకాలను పూర్తిగా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. తద్వారా ప్రతీకార చర్యల నుండి తప్పించుకోవచ్చునని భావిస్తున్నాయి.

వచ్చే ఆదాయం స్వల్పమే

భారత్ నుండి దిగుమతి అవుతున్న ఔషధాలపై ప్రస్తుతం అమెరికా ఎలాంటి సుంకాలు విధించడం లేదు. అయితే అక్కడి నుండి దిగుమతి అవుతున్న అనేక మందులపై కేంద్రం 10 శాతం సుంకం వేస్తోంది. ఉదాహరణకు కొన్ని బ్లడ్ క్యాన్సర్ల చికిత్సకు వాడే టెస్లిస్టామాబ్ ఇంజక్షన్ వంటివి. అమెరికా నుండి ఏటా 800 మిలియన్ డాలర్ల విలువ కలిగిన ఫార్మా ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంటోందని అంచనా. ఈ ఔషధాలపై సుంకాల రూపంలో ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం యాభై మిలియన్ డాలర్ల లోపే ఉంటోంది. దీనికి భిన్నంగా 2023–24లో అమెరికాకు మన దేశం నుండి 9.7 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఔషధాలు, ఫార్మాస్యూటికల్ ఎగుమతులు జరిగాయి.

జనరిక్ ఎగుమతులే అధికం

అమెరికాకు ఎగుమతి అవుతున్న ఔషధాలలో ఎక్కువ భాగం జనరిక్ మందులే. ఇవి చౌకగా లభిస్తాయి. జనరిక్ మందుల కోసమే అమెరికా ఎక్కువగా మన దేశంపై ఆధారపడుతోంది. ఒకవేళ అమెరికా కనుక ప్రతీకార సుంకాలు విధిస్తే చౌకగా మందులు తయారు చేస్తున్న భారతీయ ఫార్మా కంపెనీలు తీవ్రంగా నష్టపోతాయి. అంతేకాదు%ౌ% అమెరికా ఆరోగ్య వ్యవస్థపై కూడా బాగా ప్రభావం పడుతుంది. ఖర్చులు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చు. అమెరికా నుండి దిగుమతి అవుతున్న మందులపై భారత్ సుంకాన్ని రద్దు చేస్తే తమకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని, ఒత్తిడి తగ్గుతుందని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ (ఐపీఏ) సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ తెలిపారు. దేశంలోని 23 ప్రముఖ ఫార్మా కంపెనీలు ఐపీఏలో సభ్యులుగా ఉన్నాయి. ప్రపంచంలో జనరిక్ మందులు సరఫరా చేసే దేశాలలో భారత్దే అగ్రస్థానం. ప్రపంచ సరఫరాలలో మన వాటా 20 శాతంగా ఉంది. ప్రభుత్వ సమాచారం ప్రకారం 2023–24లో దేశం నుండి 27.85 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఫార్మా ఎగుమతులు జరిగాయి. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రపంచంలోని సుమారు 200 దేశాలకు మందులు ఎగుమతి అవుతున్నాయి. కొన్ని భారతీయ ఫార్మా కంపెనీలు తమ ఔషధ ఉత్పత్తులలో యాభై శాతం వరకూ అమెరికాకే ఎగుమతి చేస్తున్నాయి. అంటే ఆ కంపెనీలకు అమెరికా ముఖ్యమైన మార్కెట్గా నిలుస్తోందన్న మాట. బెల్జియం, దక్షిణాఫ్రికా, బ్రిటన్, బ్రెజిల్ దేశాలు కూడా భారత్ నుండి గణనీయ పరిమాణంలోనే మందులను దిగుమతి చేసుకుంటున్నాయి. మన దేశం నుండి అమెరికాకు సరఫరా అవుతున్న మందులలో 70–80 శాతం తక్కువ విలువ కలిగిన జనరిక్ మందులే. హైదరాబాద్కు చెందిన గ్రాన్యూల్స్ ఇండియా కంపెనీ తక్కువ ధరకు లభించే పారాసిటమాల్, ఇబూప్రోఫెన్, మెట్ఫార్మిన్ వంటి మందులను సరఫరా చేస్తుంది. దీని వార్షిక సరఫరాలలో 65 శాతానికి పైగా అమెరికాకే జరుగుతుంటాయి. గ్లాండ్ ఫార్మా (54 శాతం), అరబిందో (48 శాతం), జైడస్ (47 శాతం), డాక్టర్ రెడ్డీస్ (47 శాతం), సన్ ఫార్మా (32 శాతం) కూడా అధిక పరిమాణంలోనే అమెరికాకు మందులు ఎగుమతి చేస్తున్నాయి.

అగ్రరాజ్యానికీ నష్టమే

ట్రంప్ ప్రతీకార చర్యలకు దిగితే మన దేశమే కాదు%ౌ%అమెరికా కూడా నష్టపోతుంది. ఎందుకంటే మన ఔషధ కంపెనీలు తక్కువ ధరకు, నాణ్యమైన మందులను అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. అమెరికా రోగులు వాడుతున్న జనరిక్ మందులలో మన కంపెనీల వాటా 47 శాతం. అంటే మన జనరిక్ మందుల వినియోగంతో అమెరికాలో వైద్య ఖర్చులు బాగా తగ్గిపోతున్నాయి. 2022లో భారతీయ కంపెనీలు సరఫరా చేసిన మందుల కారణంగా అమెరికా ఆరోగ్య వ్యవస్థకు 219 బిలియన్ డాలర్లు ఆదా అయ్యాయి. 2013–22 మధ్యకాలంలో అమెరికాకు ఒనగూడిన ఆర్థిక ప్రయోజనం 1.3 ట్రిలియన్ డాలర్లు. ముఖ్యంగా హైపర్టెన్షన్, డయాబెటిస్, మానసిక సమస్యలు, కాలేయం, నరాలు, అల్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న అమెరికన్లకు భారతీయ కంపెనీల మందులే దిక్కవుతున్నాయి.

మూలిగే నక్కపై తాటికాయ?

సుమారు 300 కంపెనీలు అమెరికాకు మందులు ఎగుమతి చేస్తున్నాయి. అమెరికా ప్రతీకార చర్యలకు దిగితే ఈ కంపెనీల ఆర్థిక పరిస్థితి తలకిందులవుతుంది. జనరిక్ మందుల విక్రయం వల్ల 10–15 శాతం మార్జిన్ మాత్రమే ఉంటుందని, అదనపు సుంకాలు విధిస్తే మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు అది మరింత తగ్గుతుందని ఉత్పత్తిదారులు ఆందోళన చెందుతున్నారు. లాభాలు తెచ్చే మందులు తయారు చేస్తున్న సన్ ఫార్మా, లుపిన్, సిప్లా వంటి కంపెనీలు కొంత మేర తట్టుకోగలుగుతాయి. ఎందుకంటే వాటి లాభాల మార్జిన్ 30–35 శాతం వరకూ ఉంటుంది.

# గోలీ సోడా గ్లోబల్ సక్సెస్.. మీకు గుర్తుందా..
# : భారత్ నుంచి ప్రపంచానికి..!

ఒకప్పటి గోలి సోడా మీకు గుర్తుందా... వేసవిలో ఎండా వేడి నుండి చల్లబడడానికి ఇదొక చక్కటి పరిష్కారం. గోలిసోడా తయారీ చాల సింపుల్ ఇంకా పెద్దగా మెషినరీ అవసరం ఉండేది కాదు. ఇంకా దీని అమ్మకాలు, ధర ఆశించినంతలో ఉండేది. మీ చిన్నప్పటి రోజుల్లో ఎదో ఒక సందర్భంలో దీన్ని రుచి చూసే ఉంటారు. అయితే ఈ గోలీసోడా ఒకానొక మధ్య కాలంలో కనుమరుగైంది. పెప్సీ, కొకకోలా వచ్చాక ఈ గోలీసోడా మెల్లిమెల్లిగా మార్కెట్లో నుండి కనిపించకుండా పోయింది. కానీ ఈ కాలంలో గోలి సోడా బ్రాండ్ రూపంలో భారీగా పాపులర్ అవుతుంది. చెప్పాలంటే సూపర్ మార్కెట్లో మోస్ట్ డిమాండేడ్ ప్రోడక్ట్'లాగ మారింది. ప్రత్యేకంగా ఈ భారతీయ పానీయం గోలీసోడాకి విదేశాలలో చాలా డిమాండ్ ఉంది. అవును, గోలీ సోడా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ పొందింది. ఈ చారిత్రక పానీయాల బ్రాండ్ అమెరికా, బ్రిటన్ ఇంకా గల్ఫ్ దేశాల సూపర్ మార్కెట్లలో చేరడంతో ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ విభాగం అయిన వ్యవసాయ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ దీని గురించి సమాచారం ఇస్తూ, ప్రపంచంలోని ప్రధాన అంతర్జాతీయ మార్కెట్లలో దీనికి బంపర్ డిమాండ్ ఉందని తెలిపింది. అమెరికా, యుకె నుండి గల్ఫ్ దేశాలకు డిమాండ్: %లు×% నివేదిక ప్రకారం %ూాజుణూా% ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది, ఈ సాంప్రదాయ భారతీయ పానీయం కొత్త గోలి పాప్ సోడా బ్రాండ్ కింద ట్రయల్ కోసం అమెరికా, యుకె, యూరప్ ఇతర గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతుంది ఇంకా చాల సక్సెస్ అవుతున్నట్లు నిరూపించబడింది. గల్ఫ్ దేశాలలో ఫెయిర్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియాతో అతిపెద్ద రిటైల్ చైన్‌లలో ఒకటైన లులు హైపర్‌మార్కెట్‌లో స్థానం సంపాదించుకుంది, అంటే దీని ప్రజాదరణ ఒక పెద్ద ఉదాహరణ. లులు అవుట్‌లెట్లలో వీటికి కస్టమర్ల నుండి అద్భుతమైన స్పందన వస్తోంది. స్ట్రీట్ బండ్ల నుండి సూపర్ మార్కెట్లకు : భారతీయ ఇళ్లలో ఒక వస్తువుగా మారిన గోలీ సోడా ఇప్పుడు గోలీ పాప్ సోడా అనే కొత్త గుర్తింపుతో మళ్లీ తనదైన ముద్ర వేస్తోంది.



గోలిసోడా ఇకపై భారతదేశానికే పరిమితం కాకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన పట్టును ఏర్పరుచుకుంటోంది. %ఖఖ%లో నివేదికల ప్రకారం గోలీ పాప్ సోడా నోస్టాల్జియాను దాటి ఒక ట్రెండీ పానీయంగా అవతరించింది, అంతేకాదు ఈ ఆధునిక కాలంలో సాంప్రదాయ రుచిని కోరుకునే ప్రజల్లో ప్రజాదరణ పొందింది. మార్చి 17 నుండి 19 వరకు జరిగిన ఇంటర్నేషనల్ ఫుడ్ %డ% బెవరేజ్ ఈవెంట్ లండన్ 2025లో %ూాజుణూా% గోలి పాప్ సోడాను కూడా ప్రదర్శించింది. ఈ వేదిక భారతీయ వ్యవస్థాపకులను ప్రపంచ కొనుగోలుదారులతో కనెక్ట్ అవ్వడానికి అండ్ భారతదేశ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ విస్తరణ ప్రదర్శించడానికి అవకాశాన్ని అందించింది.

కస్టమర్లను పిండేస్తున్న బ్యాంకులు.. ఎటిఎం వాడితే ఇక ఛార్జీలు వాయించుడే.. ఏప్రిల్ నుండి అమలు

గోలిల తో తయారు చేసిన ఈ సోడా సీసా కేవలం సాఫ్ట్ డ్రింక్ మాత్రమే కాదు, భారతదేశ ఆహార వారసత్వాన్ని ఒక సీసాలో నింపిన కథ అని గమనించాలి. గోలీ పాప్ సోడా ప్రపంచవ్యాప్తంగా కొత్త అభిమానులకి పరిచయం అవుతూ దాహాన్ని తీర్చడం కంటే ఎక్కువే చేస్తోంది. స్వదేశీ రుచులు మల్టీనేషనల్ దిగ్గజాలతో కూడా నిలబడగలదని రుజువు చేస్తోంది. ఈ డ్రింక్ హైలెట్ విషయం ఏంటంటే దాని ప్యాకేజింగ్ దీనిని ఓపెన్ చేసేటప్పుడు వచ్చే పాప్ అప్ సౌండ్ ఇంకా దాని ఓపెన్ చేసే విధానం అద్భుతం. భారతీయుల్లో ప్రతి ఒక్కరి చిన్నతనం నుండి అన్ని వయసుల వారు ఇష్టపడే ఈ గోలిసోడా ఇప్పటికి కొన్ని మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తుంది.

# 'పోటీ అనేది ఆటవిక న్యాయం

'పోటీ అనేది ఆటవిక న్యాయం, సహకారం అనేది నాగరిక న్యాయం' అని అంటారు పీటర్ క్రొపొట్కిన్. కానీ అనాగరికంలోనూ, ఆటవికంలోనూ పరస్పర సహకారాలున్నాయి. అసలు ప్రకృతి పరిణామంలోనూ ఘర్షణ, సహకారం కలగలసే ఉంటాయి. సహకారంతోనే అభివృద్ధి అంతా జరిగింది. ఘర్షణ వేరు, పోటీ వేరు. పోటీతో అసూయలు, కోపాలు, ద్వేషాలు, శత్రుత్వాలు పెరగటానికి అవకాశాలున్న వ్యవస్థ మనది. పోటీ అనేది సముజ్జీల నడుమ, సమాన స్థాయిల మధ్య ఉండటం, అదీ అభివృద్ధి కోసం ఆరాటంగా ఉండాలే తప్ప, క్రూరత్వానికీ, నిస్సహాయితకు దారి తీయకూడదు. అందులోనూ ఈ పోటీలోకి డబ్బు ప్రభావం పెరిగిన తర్వాత గెలవటం, ఓడటం వ్యాపారంగా మారిపోయింది. పోటీలో ఓడిననాడు, పోటీపడలేనినాడు, మనల్ని మనం నిందించుకోవడం, అసమర్థునిగా చిత్రించుకోవడం పెరిగి ఒత్తిడికి గురయ్యి భవిష్యత్తునే ఛిద్రం చేసుకుంటున్నాము. ముఖ్యంగా ఈ పోటీ విద్యారంగానికి పాకి, విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట ఒక భయంకర ఉచ్చులా బిగుసుకుంటోంది. పిల్లలు అనేకానేక కారణాల, ప్రమేయాల వల్ల భిన్నమయిన స్థాయిలను కలిగి ఉంటారు. వేరు వేరు నైపుణ్యాలనూ, సృజనాత్మకతలను, దృష్టికోణాలను కలిగి ఉంటారు. కానీ నేడు మన విద్యా వ్యవస్థ ఒకే రకమైన మూస తరహా యాంత్రిక విజ్ఞానాన్ని అందించే కేంద్రంగా మారింది. ఇందులో పోటీపడి ఓడినవాడు, ఎందుకూ పనికిరాడనే భావాన్ని కలిగించడమూ ఈ విద్యావ్యవస్థ అందించిన ఆలోచనే. అందుకనే అనేకమంది ఐఐటీలు చదువుతున్న విద్యార్థులు, ఒత్తిడి భరించలేక తమను తామే హత్య చేసుకుంటున్నారు. లేదంటే హత్యలు చేసేవాళ్లుగా మారిపోతున్నారు. కాకినాడలో జరిగిన సంఘటన చూస్తే, ఈ విద్యావ్యవస్థ ఎంతటి క్రూరత్వాన్ని ఇంజెక్ట్ చేస్తున్నదో బోధపడుతుంది. ఆ సంఘటన తలుచుకుంటేనే గుండెలన్నీ అవిసిపోతున్నాయి. ఒకటో తరగతి, యూకేజీ



చదువుతున్న ఇద్దరు పిల్లల్ని చేతులు, కాళ్లూ తాళ్లతో కట్టేసి, నీటి బకెట్‌లో తలలు ముంచి స్వయాన తండ్రే తన పిల్లల్ని దారుణంగా చంపేసాడు. తన పిల్లలు ఇతరులతో పోటీపడలేకపోతున్నారని, ప్రపంచంతో పోటీ పడలేక పోతున్నందుకు చంపేస్తున్నాననీ మరీ సూసైడ్ నోట్ రాసి చంపేశాడు. తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి చ దువుకున్నవాడే, ఓఎన్‌జీసీలో ఉద్యోగం. మరి చదువు ఏమిచ్చింది ఇతనికి? ఎదురీది బతకటమెలాగో నేర్పాలి కదా చదువు! ముక్కు పచ్చలారని పిల్లల్ని చంపడమేమిటి? ఎంత క్రూరత్వం నిండుతోంది మనుషుల్లో! అంత చిన్న పిల్లలు ఎవరితో పోటీపడాలి! ఎల్‌కేజీ నుండే ఐఐటీ కోచింగ్‌లకు అవకాశమిస్తున్న బడులూ, అందుకోసం మరీ పిల్లల్ని పంపుతున్న తల్లిదండ్రుల్ని మనం చూస్తూనే ఉన్నాం. ఈ రకమైన విధానం ఎందుకు పురుడుపోసుకుంది? విద్య, లాభనష్టాల వాణిజ్యమయ్యాక అందే ఆలోచనదే. డాలర్ కరెన్సీలు పోగుపడేసే మరలుగా మారిపోవడం తప్ప, మనుషులు మానవీయంగా వ్యవహరించడం ఆవిరయిపోతూనే ఉంది. పిల్లల, వారి వారి మానసిక స్థితులను బట్టి, అభిరుచులనుబట్టి ఎలాంటి శిక్షణలిప్పించాలన్న ఆలోచనలే లేని అశాస్త్రీయ విద్యా వ్యవస్థ మనది. పిల్లలు ఇలానే ఎదగాలన్న మూసధోరణి మనందరిలోనూ వేళ్లూనుకొని ఉంటోంది. సమాజ మానసిక స్థితీ అనారోగ్యమైపోయింది. మొన్నీ మధ్య హైద్రాబాద్‌లో అప్పులయ్యాయని చదువుకున్న అధ్యాపకుడే, తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి, తానూ, తన భార్య ఆత్మహత్య చేసుకున్నారు. ఇలాంటి బలహీన మానసిక స్థితిలోకి నేటితరం ఎక్కువగా వెళ్లటం ఆందోళన కలిగించే విషయం. పిల్లలను, భార్యను చంపే అధికారం ఎవరిచ్చారు వీళ్లకి? ఈ చదువులు ఎంత అపసవ్య జ్ఞానాన్ని అందిస్తున్నాయి! మానసిక దౌర్భల్యం పెరిగిపోతున్నది. చిన్న చిన్న విషయాలకే ప్రాణాలు తీయటమో, ప్రాణాలు తీసుకోవటమో చేస్తున్నారు. ఇవన్నీ సామాజిక రుగ్మతలో భాగంగా జరుగుతు న్నాయి. నేటితరం మెదళ్లపై వచ్చిపడుతున్న సమాచారమూ, విషయమూ, దృశ్యమూ అన్నీ వ్యాపారాత్మక వ్యర్థ కాలుష్యాలతో నిండిపోతున్నది. అదే తిరిగి ప్రతిఫలిస్తున్నది. ఇటీవల ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను కొట్టలేక, తిట్టలేక, చదువు, క్రమశిక్షణ నేర్పలేకపోతున్నామని బాధపడుతూ విద్యార్థులనే క్షమాపణ కోరుతూ సాష్టాంగ నమస్కారం చేశాడు. అంటే, విద్యార్థులను దండించే, తిట్టే అధికారం లేకుండా పోయిందని, అది లేకపోతే అధ్యయనం సాగదని బాధపడటంలో ఎంత అవగాహనా రాహిత్యం ఉందో అర్థమవుతుంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇలాంటి అశాస్త్రీయ ఆలోచనలతో విపరీత చర్యలకు పూనుకుంటున్నారు. ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా, స్వేచ్ఛగా పిల్లలు అభ్యసనం కొనసాగించగలిగితేనే నిజమైన మనుషులుగా, మానవీయతతో ఎదుగుతారు. ప్రేమైక సమాజానికి వారసులవుతారు. పోటీలోపడి కొట్టుకుపోతే బ్రతుకునే కోల్పోతారు. తల్లిదండ్రులూ ఆలోచన చేయండి!

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య, (జూన్ 26): చింతపల్లి మండలం కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ముగ్గురు నిరుపేద విద్యార్థినులకు గురువారం వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు యూనిఫామ్ స్కూల్ కొనుగోలు నిమిత్తం 6000/-ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు వివిఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పౌండేషన్ చైర్మన్ అభినందించారు. మునుముందు ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి,చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అలీ, నవతెలంగాణ రిపోర్టర్ జెల్ల నరసింహ్మా, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత..మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్-నేటి ప్రభాత సూర్య: తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని గురువారం హైదరాబాద్ బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోనీ మంత్రి నివాసంలోసమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తు,అన్ని వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేస్తా అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్య

## సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



ఇబ్రహీంపట్నం - నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జి (జూన్ 26) : ఇబ్రహీంపట్నం మండలం లోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది కలిసి విద్యార్థులకు మాదకద్రవ్యాలు, డ్రగ్స్ గంజాయి,చాక్లెట్స్ వీటిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను నివారించేవిధంగా పోరాడాలని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తులో చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఐసిఐడిఎస్ సూపర్వైజర్స్ సరళ, వనజ, రవలీల అంగన్వాడీ టీచర్స్ వారి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవ అందించాలి



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య, జూన్ 26 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ వైద్యాధికారులకు సూచించారు. గురువారం వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, ఏమేమి సౌకర్యాలు ఉన్నాయో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిమాసింగ్ ఆసుపత్రిలోని రోగులు, ప్రసూతి వార్డులను సందర్శించి వైద్య సేవలు, సౌకర్యాలను నేరుగా తెలుసుకున్నారు. అదే విధంగా ఆసుపత్రికి వైద్య పరికరాలు అవసరం ఉందని, దీంతో పాటు కొన్ని చోట్ల మరమ్మతులు కూడా చేయించాలని వైద్యాధికారులు అదనపు కలెక్టర్ దృష్టికి తేగా, ఆసుపత్రికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. నర్సింగ్ కళాశాల కోసం భవనం కేటాయించాలని కోరగా, దీనికి అదనపు కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే కేటాయిస్తామని

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీలు, రికార్డుల పరిశీలన

### కేశంపేట్ వ్యవసాయ అధికారి శిరీష .

### కేశంపేట్, కొత్తపేట్, ఇప్పలపల్లి గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీలు.



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూన్26): : నాణ్యమైన ఫర్టిలైజర్, పురుగుమందులు, విత్తనాలు, రైతులకు ఇవ్వాలి లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి శిరీష అన్నారు. కేశంపేట్ మండల వ్యవసాయ అధికారి గురువారం మండల పరిధిలోని కేశంపేట్, కొత్తపేట్, ఇప్పలపల్లి, గ్రామాలలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ లు నిర్వహించారు. ఇప్పలపల్లి గ్రామంలో ప్రధానమంత్రి కిసాన్ అభివృద్ధి కేంద్రం లో వ్యవసాయ అధికారులు తనిఖీ లు చేశారు. వ్యవసాయ అధికారులు పలు ఫర్టిలైజర్ దుకాణాలను సందర్శించి, విక్రయిస్తున్న ఎరువుల నాణ్యతను, నిల్వలను, రికార్డులను, పరిశీలిస్తున్నారు. రైతులు ఎరువులు కొనేటప్పుడు మోసపోకుండా ఉండటానికి, అధిక ధరలకు అమ్మకుండా ఉండటానికి ఈ తనిఖీలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దుకాణాల యజమానులు రైతులు వ్యవసాయ అధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో

# అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య, (జూన్ 26) : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.

గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవంపురస్కరించుకొని అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ "మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం పై

జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ

ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు

చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని, డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ

ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినవుతానని" ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాలు సేవిస్తే కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని

సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం య్నొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో, పాఠశాలలో కూడా రాచకొండ



కమిషనరేట్ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని, తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక

మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు.

డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత

నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

అనంతరం అదనపు కలెక్టర్ డ్రగ్స్ కు నో చెప్పండి, సేటు నో డ్రగ్స్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి నరసింహ రావు, బిసి సంక్షేమ శాఖ అధికారి కేషురామ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, పోలీసు అధికారులు, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్లు కృష్ణప్రియ, ఉజ్వల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యానికి ఈనెల 30న ఆఖరు తేదీ

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్ (జూన్ 26) : ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన మూడునెలల రేషన్ బియ్యం ఒకేసారి జూన్ నెలలో పంపిణీ చేసే కార్యక్రమంలో ఇప్పటికే 92 శాతం కోటా పంపిణీ పూర్తయినప్పటికీ ఇంకా మిగిలిన కార్డుదారులెవరైనా ఉన్నట్లయితే ఈ నెల 30 వతేది లోగా రేషన్ కాటా తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి. ఎస్. చౌహాన్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మూడు నెలల బియ్యం తీసుకోని వారెవరైనా ఉంటే తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కోరారు.

## అంతర్జాతీయం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, అవగాహన సదస్సు

### విద్యార్థులతో ర్యాలీ, సమావేశం, నిర్వహించిన కేశంపేట్ సీఐ నరహరి ఎస్సై రాజకుమార్



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూన్ 26): కేశంపేట్ మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, గ్రామస్తులు ఉపాధ్యాయులతో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో కేశంపేట పోలీస్ సిఐ నరహరి ఎస్సై రాజకుమార్ పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ సిఐ నరహరి.. గ్రామంలో చుట్టుపక్కల పల్లెలలో మాదకద్రవ్యాలు, అనగా గంజాయి, డ్రగ్స్, గుట్కాలు, గుడుంబా, ప్రభుత్వము నిషేధించిన మత్తు పదార్థాలు, ప్రజలు సేవించకుండా చూసే బాధ్యత విద్యార్థులది, గ్రామస్తులది యువకులదే అని అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించే ప్రజలను చైతన్యపరిచి వారికి మంచి సూచనలు ఆరోగ్యకరమైన అలవాట్లు సూచించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు గ్రామాలలో అవగాహన లేని ప్రజలకు అవగాహన కల్పించడం తమ బాధ్యతగా అలవాటు చేసుకోవాలని, గ్రామాల అభివృద్ధి దేశానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. మాదకద్రవ్యాలు గంజాయి, డ్రగ్స్, గుట్కా,



గుడుంబా, జూదం, బెట్టింగులు, చెడు అలవాట్లకు బానిసలైన వారిని గుర్తించి , అవగాహన కల్పించాలని వినకపోతే పోలీసులకు తెలియజేయాలని, అలాగే గ్రామాలలో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసే వారిని గుర్తించి వారికి మంచి సూచనలు ఇస్తూ.. హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్ తో వాహనాలు, మోటార్ సైకిల్, బండ్లు నడప రాదని కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని ప్రయాణించాలని యువకులకు తెలియజేయడం మీ బాధ్యతని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిఐ నరహరి ఎస్సై రాజకుమార్, పోలీస్ నరసింహులు శెట్టి, గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వన మహోత్సవం, అంటూవ్యాధుల నివారణ, అంశాలపై సమావేశం

### కేశంపేట్ ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం విజయవంతం..



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ప్రతినిధి (జూన్ 26): కేశంపేట్ మండల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోపికృష్ణ మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండలం లోని అన్ని శాఖల అధికారులు, మరియు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని "వన మహోత్సవం" కార్యక్రమూలో అన్ని శాఖల వారి నుండి చెట్లు.. నాటించాలని లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగ స్వాములు కావాలని తీర్మానించారు. అదే విధంగా వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ అంటువ్యాధులు రాకుండా గ్రామాలలో పారిశుద్ధ్యం పనులు చేయించి గ్రామాలు రోడ్లు మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించమని సమావేశంలో అధికారులు తీర్మానించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి గోపికృష్ణ, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీ కిష్టయ్య, మండల తాసిల్దార్ ఆజాంఅలీసార్, వ్యవసాయ అధికారి శిరీష, ఉపాధి హామీ పథకం ఏపీవో అజీజ్, ఫారెస్ట్ అధికారి, వైద్యాధికారి నికిత, అధికారులు పాల్గొన్నారు. హాజరైన ఏపిఎం భగవంతు గ్రామ కార్యదర్శులు, శ్రీనివాస్, ధనుంజయ, అగ్రికల్చర్ ఏ ఈ ఓ సుధా, రాజేశ్వరి, వినయ్, సెక్రెటరీవరలక్ష్మి ,శివశంకర్ ,శ్రీశైలం, రమాదేవి, లక్ష్మీప్రసన్న, అలివేల, తదితర ప్రభుత్వ ఉద్యోగస్తులు గ్రామపంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రశాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి..




షాద్ నగర్ నేటి ప్రబాత సూర్య జోన్ ప్రతినిధి (జూన్ 26): కేశంపేట్ మండల పరిధిలోని లేమామిడి గ్రామ పంచాయితీ లోని తుర్కలపల్లి గ్రామంలో దిద్దెల ప్రశాంత్ మరణించి న విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులతో తెలుసుకొని వారి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిచి ప్రశాంత్ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ.. మనోధైర్యాన్ని అందించాన, కేశంపేట్ మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి... ఈఆర్థిక సాయం తుర్కపల్లి కాంగ్రెస్ నాయకులు ఏ. శ్రీనివాస్ గౌడ్ ప్రకాష్ గౌడ్ గోపాల్ గౌడ్ తదితరుల ద్వారా అందజేశారు.

## నషా ముక్త్ భారత్ ప్రోగ్రాం విజయవంతం



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇన్చార్జ్ (జూన్ 26): మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. కేశంపేట్ మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి, ప్రభుత్వం నిషేధించిన మాదకద్రవ్యాలు వాడరాదని కళాశాల విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ ఎంపీడీవో కిష్టయ్య, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్, శమంతకమని, ఏ డబ్ల్యు టి ఎస్ రాములమ్మ, పద్మమ్మ, విద్యార్థి విద్యార్థినీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్ద జానంపేట పోచమ్మ దేవాలయం లో ఆషాడమాసం ప్రత్యేక పూజలు



షాద్ నగర్ నేటి ప్రబాత సూర్య జోన్ ఇన్చార్జి (జూన్ 26): షాద్ నగర్ లో ఆషాడ మాసం తొలి రోజు గురువారం పురస్కరించుకొని పెద్ద జానంపేట 12వ వార్డులో పోచమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి అర్చనలు అభిషేకాలు చేశారు. ఈ మాసంలో గ్రామ దేవతలకు బోనాలు పోతురాజుల విన్యాసాలు ఈ మాసంలో ప్రత్యేకంగా దేవాలయాలను అలంకరించి భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి బోనాలు సమర్పిస్తారు. అమ్మవారి కృపా కటాక్షాలు సమస్త భక్తజనులను కాపాడుతుందని భావిస్తారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులను మలగారి సత్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆకుల ప్రదీప్, కానుగు అనంతయ్య, నందకిషోర్, కాంగ్రెస్ నాయకులు దిలీప్, బిసి నాయకులు కత్తి శేకరప్ప, సుదీప్ జాదవ్, అభిలాష్, అమరలింగేశ్వర ప్రవీణ్, గంద్రతి శివయ్య, రాజయ్య, గంద్రతి కిరణ్, కిరణ్, పి.రవి,పి.రాజు, ఎం. కృష్ణ, హరీష్, శ్రీశైలం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ముంతాల్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు శంకుస్థాపన



ప్రభాత సూర్య న్యూస్ కొండమల్లేపల్లి జూన్ 26 : కొండమల్లేపల్లి మండలం కోల్ ముంతాల్ పహాడ్ గ్రామంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,మాజీ ఎంపిటిసి మాడుగుల యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక TGTEL/25/A0784



శుక్రవారం - 27 - జూన్ - 2025

## జగదాంబికా అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర ప్రజలపై ఉండాలి

గోల్కొండ కోట అమ్మవారికి కుమ్మరులు తొలి బోనం సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాం ఎలిమినేటి సాయి



ప్రభాత సూర్య న్యూస్ కొండమల్లేపల్లి జూన్ 26 : గోల్కొండ కోట జగదాంబికా మహంకాళి, ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదం తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉంటుందని కుమ్మరి శాలివాహన యువజన సంగం రాష్ట్రఅధ్యక్షుడు ఎలిమినేటి సాయి అన్నారు.తెలంగాణ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని గోల్కొండ కోటలో జగదాంబికా మహాకాళి, ఎల్లమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఆహ్వానం మేరకు గోల్కొండ కోట వెళ్లిన ఎలిమినేటి సాయి మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించుకునే బోనాల పండుగను ముందుగా గోల్కొండ కోట నుండి ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఇక్కడ ముందుగా కుమ్మరులు అమ్మవారికి మట్టి కుండలో బోనాన్ని సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. పూజా కార్యక్రమాలతో ప్రజలలో భక్తి భావాలు పెరిగి సన్మార్గంలో నడిచేందుకు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి నూతన సీ.ఐ గా నవీన్ కుమార్

ప్రభాత సూర్య న్యూస్ కొండమల్లేపల్లి జూన్ 26 : గతంలో నాంపల్లి సీఐ గా పనిచేసి 3 నెలల క్రితం ట్రాన్స్ఫర్ లో ఐజీ ఆఫీసులో లొ పనిచేస్తూ ఇప్పుడు మల్లేపల్లి సీఐ గా ఛార్జ్ బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ గారు 83408 95726::



## జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్బంగా

ప్రభాత సూర్య న్యూస్ కొండమల్లేపల్లి జూన్ 26:జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగాలిమరియు యాంటీ డ్రగ్ వీక్ లో బాగంగా ఈ రోజు మల్లేపల్లి పట్టణం లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమం లో .సిఐ రాజు,ఎస్. ఐ రమేష్ ఎంఈఓ నాగేశ్వర రావు మరియు పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఆర్డీటిని కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలి

## ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ గా సాకే హరి ఏకగ్రీవం



అనంతపురం ప్రభాత సూర్య, ప్రతినిధి: 26 : పేద ప్రజల కల్పతరువు ఆర్డీటిను కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలని ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి అన్నారు. గురువారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆర్డీటి పర్యవేక్షణ జేఏసీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పలు కుల,ప్రజా సంఘాలు దివ్యాంగులు కలిసి ఆర్డీటి జిల్లా నుండి తరలిపోతే ఎంతో లోటన్న అంశంపై చర్చించారు. ఇప్పటికే నాలుగు లక్షల 71,200 మంది ప్రత్యక్షంగా లబ్ధి పొందారని లక్ష దాకా గృహాలు నిర్మించుకోగా వ్యవసాయ,ఉపాధి,క్రీడా రంగాలలో ఆర్డీటి చేసిన సేవలు అమోఘమన్నారు.నిరంతరం పేద ప్రజల మన్ననలు పొందుతున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ స్థాపించిన ఆర్డీటికి కేంద్రంలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కాకుండా అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు.ప్రభుత్వ పరిపాలనకు ప్రత్యామ్నాయంగా విద్య,వైద్య రంగాలలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పేదలకు సాయం చేసిందన్నారు.ఘన చరిత్ర కలిగిన ఆర్డీటిని కాపాడుకోవడానికి కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు.ఈ సందర్భగా ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ గా ఏకగ్రీవంగా సాకే హరి ఎన్నికయ్యారు నూతన కన్వీనర్.సాకేహరిమాట్లాడుతూ.అనంతపురం ఉమ్మడి జిల్లాల పేద ప్రజలు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ఎప్పుడు రుణ పడి ఉంటారన్నారు. కానరాని దేశాల్లో జన్మించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపుర్జిల్లాఅభివృద్ధి,చైతన్యం,మార్పు కోసం చివరివరకు తపించారని ఆయనఆశయాలునెరవేర్చడంలో భాగస్వాములౌదామన్నారు.తక్షణం ఆర్డీటికి కేంద్రం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం పోరాటాలు చేయాలన్నారు. అందులో భాగంగా మొదటి దశగా ఉమ్మడి జిల్లాలోని ఇద్దరు ఎంపీలకు సేవ్ ఆర్డీటి వినతి పత్రాలు అందజేయడానికి ఐక్యం కావాలన్నారు.తర్వాత పలు విధాల రూపాలలో ఆర్డీటి ఎఫ్ సి ఆర్ ఎ జరిగేంతవరకు కలిసికట్టు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.సమావేశంలో వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు పాల్తూరు ఆనందరాజు,చామలూరు రాజగోపాల్,ఓబులేసు,సుగమంచి శ్రీనివాసులు, చాబాల జగదీష్,మందల రమేష్,బుడగ జంగం అంజి,టి పి రామన్న,మారెన్న, వసంతకుమార్,రాజేష్, రామాంజనేయులు,మిద్దెఓబులేష్,దండు వారిపల్లిరాజు,రామకృష్ణ, రాకెట్లసూర్యనారాయణ, నరేంద్ర,లాలెప్ప,అదాం,లక్ష్మయ్య పలువురు నాయకులుపాల్గొన్నారు.

## “గ్రామాభివృద్ధికి మార్గం యువ నాయకత్వం ద్వారానే సాధ్యం ఈసారి ప్రతి గ్రామానికి యువతే సర్పంచ్ కావాలి”

“గ్రామాల్లో యువత స్థానిక ఎన్నికల బరిలోకి రావడానికి సిద్ధంగా ఉండాలి వరిపల్లి అనిల్ కుమార్ పిలుపు”



మహబూబాబాద్ ప్రభత సూర్య ప్రతినిధి :26 : త్వరలో జరగనున్న తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, గ్రామ అభివృద్ధికి యువత నాయకత్వం అత్యంత అవసరమని సోషల్ జస్టిస్ పార్టీ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ వెల్లడించారు. “దశాబ్దాలుగా కొంతమంది గ్రామ రాజకీయాల్లో అధికారాన్ని తుపాకీలా ఉపయోగిస్తు యువతను తక్కువగా చూసి, నియంత్రించే ప్రయత్నాలు చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. యువతే మార్పు తేవగల శక్తి,” అని మరియు ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని, ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ,వార్డు మెంబర్ లాంటి స్థానాలకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలి అని ఆయన పిలుపునిచ్చారు. “ఓ యువత! ఇంకెన్నాళ్లు వాళ్ళకి వీళ్ళకు జై కొట్టుకుంటూ బానిసగా పని చేస్తావు? ఈసారి నువ్వే కదన రంగానికి దిగీ, నువ్వే గ్రామానికి నాయకుడవు కావాలి,” అని ఆవేదనతో వ్యక్తం చేశారు.అభివృద్ధి, పారదర్శక పాలన, సమానతకు నాంది పలకాలంటే, యువత రాజకీయాల్లోకి రావడమే మార్గమని మరియు గ్రామాల్లోని ప్రజలు కూడా మార్పు కోసం ఆశతో ఎదురు చూస్తున్నారని అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

## అపరిచిత వ్యక్తితో మోసపోయిన రిటైర్డ్ టీచర్

ఏటిఎం కార్డు మార్చి నగదు చోరీ

డబ్బులు డ్రా చేసుకొని వుడాయించిన అపరిచిత వ్యక్తి



రాజంపేట ప్రభాత సూర్య ప్రతినిధి : ఏటిఎం లో డబ్బులు తీయడం రాదా? సహాయం చేయమంటారా! అనే మాటలు వింటేనే హడలెత్తి పోతున్నారు నందలూరు మండల ప్రజలు. చదువురాని వారు, వృద్దులు, ప్రస్తుత టెక్నాలజీపై అవగాహన లేనివారే వీరి టార్గెట్. మాయ మాటలు, దయార్థ హృదయులనే ముఖ హావా భావాలు వీరి స్కిల్స్. వీరిని ఒక్కసారి నమ్మితే అంతే, మీ బ్యాంకు అకౌంట్ లో డబ్బులు డ్రా చేసినట్లు నిమిషానికి ఒక సారి మీ ఫోన్ లో మెసేజ్ లు చూసి బాధ పడవలసిందే. నందలూరు మండలంలో ఇదే ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఏటిఎం వద్ద ఓ అపరిచితవ్యక్తి రిటైర్డ్ టీచర్ ఏటీఎం కార్డు మార్చి నగదును స్వాహా చేశాడు. చానుపాటి నరసింహులు అనే రిటైర్డ్ టీచర్ నగదు డ్రా చేసేందుకు పలుమార్లు ప్రయత్నించాడు. ఈ తరుణంలో ఓ అపరిచిత వ్యక్తి చానుపాటి నరసింహులును మాటల్లో పెట్టి ఏమార్చి ఏటీఎం కార్డు మార్చి అక్కడ నుంచి జారు కున్నాడు. వెంటనే నందలూరు బస్ స్టాండ్ ఎస్బీఐ ఏటీఎంలో మూడు సార్లు 25 వేలు నగదు డ్రా చేసి అక్కడ నుంచి ఆ అపరిచిత వ్యక్తి హుటాహుటిగా ఆటోలో రాజంపేట వైపు వెళ్లిపోయినాడు. బాధితుడి ఫోన్ కు డబ్బులు డ్రా చేసినట్లు మెసేజ్ లు రావడంతో బాధితుడు లబో దిబో మంటు నందలూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా నందలూరు పోలీసులు సీసీ పుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. అపరిచితులను నమ్మి ఏటిఎం లు, వాటి పిన్ నెంబర్లు చెప్పవద్దని ఎస్ ఐ మల్లిఖార్జున రెడ్డి మండల ప్రజలకు సూచనలు అందజేశారు.

## చిన్నారి దళిత బాలిక పై హత్యచారం చేసిన నిందితున్ని ఉరితీయాలి నెరమెట్ల ఎల్లన్న డిమాండ్



అనంతపురం ప్రభాత సూర్య ప్రతినిధి: 26 : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తాలూకా ఓ మండలం లో మూడు సంవత్సరాల దళిత చిన్నారిపై కామంతో కళ్ళు మూసుకుపోయిన 25 సంవత్సరాల వయసు గల వ్యక్తి అత్యాచారం చేయడం అతి హీనమైన చర్య ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై మహిళల,పైన చిన్నారుల పైన. అగత్యాలు నిత్యము తీవ్రతరంగా ఉన్నాయి చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితుడిని ఉరితీయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న డిమాండ్ చేస్తున్నాడు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మద్యము గంజాయి మద్యలో యువత పెడదారి పడుతూ చిన్నారులు పైన అగత్యాలకు పాల్పడుతున్నారు.గంజాయిని వెంటనే ప్రభుత్వము నివారించాలని ప్రభుత్వము న్ని కోరడమైనది. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం..



నేటి ప్రభాత సూర్య ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఇంచార్జి జూన్ 26 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్-2025 కౌన్సెలింగ్ సర్టిఫికేట్ ధృవీకరణ ప్రక్రియ చేపట్టారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా డిస్ట్రిక్ట్ మొబైల్ సైన్స్ ఫేర్ ఆఫీసర్ కె. మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై, మొదటి ధృవీకరణ ఫారాన్ని విద్యార్థికి అందజేశారు. విద్యా సేవల్లో తనదైన ముద్ర వేసుకున్నా మధుకర్, గత ఐదు సంవత్సరాలుగా ఆసిఫాబాద్ జిల్లా డీఈఓ ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత పోలీసెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది 200 మందికి శిక్షణ అందించగా, వారిలో 75 మంది విద్యార్థులు పాలీసెట్ -2025లో ఉత్తీర్ణులై కౌన్సెలింగ్‌కు హాజరయ్యారనీ తెలిపారు. ఆయన సేవలను గుర్తిస్తూ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. ఎం. దేవేందర్ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది మధుకర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఐ శాఖ హెడ్ బీ వెంకటేశ్వర్లు, ఈఈఈ శాఖ హెడ్ ఎస్ నాగరాజు, వర్క్‌షాప్ సూపరింటెండెంట్ డీ రాందాస్, కౌన్సెలింగ్ ఇంచార్జి టీ. మధుకర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## అవినీతి మయమైన కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



నేటి ప్రభాత సూర్య ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26: : బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల్లో అవినీతి బాగా పెరిగిపోయిందని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో కూడా ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నిక అయిన తర్వాత నియోజకవర్గవ్యాప్తంగా అవినీతి హద్దు మీరిందని, ఎమ్మెల్యే అండదండలతో ఎమ్మెల్యే అనుచరులు అన్ని రంగాల్లో తీవ్రస్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బెల్లంపల్లి కూరగాయలు మార్కెట్ సముదాయంలో స్టాళ్లు కేటాయింపులో కూడా అవినీతి జరిగిందని, అర్హులకు కేటాయించాల్సిన స్థాళ్లను ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులు అక్రమంగా వారి కుటుంబసభ్యులకు, బంధువులకు ఇప్పించుకున్నారని తెలిపారు. విషయమై బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడానికి వచ్చిన తమను కార్యాలయంలోనికి వెళ్లకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పోలీస్ లతో అక్రమంగా అడ్డుకున్నారని, ప్రభుత్వ కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకునే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులను కలవడానికి వచ్చిన తమను అడ్డుకోవడం పోలీసులకు న్యాయం కాదని, అలాగే అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు. అర్హులకు



న్యాయం చేయాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు బెల్లంపల్లి కూరగాయలు మార్కెట్ సముదాయ స్టాళ్ల కేటాయింపులో జరిగిన అవినీతికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు అనర్హులకు



కేటాయించిన స్థాళ్లను రద్దు చేసి వెంటనే అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరంగా సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అర్హులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తమను కలవాలని, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తామని, అధికారంలో ఉన్నా, లేకున్నా అనునిత్యం ప్రజాసేవకు సంసిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, బెల్లంపల్లి మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ సుదర్శన్ , బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్ , బెల్లంపల్లి మాజీ ఎంపీపీ సుభాష్ రావు , బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ...

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో రాధా రాణి



యాచారం-నేటి ప్రభాత సూర్య నూతన యాచారం ఎంపీడీవో కే రాధ రాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు.



హైదరాబాదు ఉప్పల్ జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహించారు. గతంలో కరీంనగర్ ఎంపీడీవో గా 20 సంవత్సరాలు అనుభవం కలిగి ఉన్నారు. నూతన ఎంపీడీవోను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ శ్రీలత , సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, శాలువాతో సన్మానించి, స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన రోజే పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

## మత్తు వదులుతనే బంగారు భవిష్యత్తు

విద్యార్థులతో భారీ ర్యాలీ

-డ్రగ్స్ ను నివారించండి

-బంగారు భవిష్యత్తును యువత పాడు చేసుకోవద్దు

-యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి




యాచారం నేటి ప్రభాత సూర్య ( జూన్26): సమాజంలో విద్యార్థులు, యువకులు మత్తు వదిలితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అవకాశం ఉందని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో యాచారం కేజీబీవీ హాస్టల్, గునుగల్ మోడల్ స్కూల్ విద్యార్థులతో అంగన్వాడి సూపర్వైజర్ తులసి ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో సమాజాన్ని కాపాడడానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని చెప్పారు. మరకద్రవ్యాలు కేసులు వస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు తన వర్క్ బిజీ లో ఉన్నారు. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలుగా మారుతున్నారు. డ్రగ్స్ ఎవరు తీసుకున్న యాచారం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రస్సు నివారణపై కఠినమైన చర్యలు ఉంటాయి. యువకులు డ్రగ్స్ కు గంజాయి కి అలవాటు పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ సీఐ నాగమణి, ప్రిన్సిపల్ అరుణ, లావణ్య అంగన్వాడీ టీచర్లు , విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం



ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్26): గురు నానక్ విద్యాసంస్థలు, గురు నానక్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం క్మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను గురించి అవగాహన కల్పించడమే కాకుండా, డ్రగ్-రహిత సమాజ నిర్మాణంలో యువతను చురుకుగా భాగస్వాములుగా మార్చడం. ఈ కార్యక్రమంలో వైద్య, చట్టపరమైన, పోలీస్ శాఖల నిపుణులు పాల్గొని, మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల శారీరక, మానసిక, సమాజంపై కలిగే దుష్ప్రభావాలను వివరించారు. విద్యార్థుల సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించేందుకు, తెలంగాణ యాంటీ-నార్కోటిక్ బ్యూరో (టి జి ఎన్ ఏ బి) తరఫున కార్యక్రమాలలో విశేషంగా పాల్గొన్న వారికి జ్ఞాపికలు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవఅతిథులుగా ఇబ్రాహీంపట్నం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్ర్ సింగ్ , నితిన్ రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, డా. పి. పార్ధసారధి (జాయింట్ డైరెక్టర్), డా. కె. వెంకటరావు (ప్రిన్సిపల్), డాక్టర్ రిషిసాయల్, అసోసియేట్ డైరెక్టర్, డాక్టర్ రాజ్‌కుమార్ (కార్యక్రమ కోఆర్డినేటర్), ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. గురు నానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, గురు నానక్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ తన సందేశంలో “మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాటంలో విద్యాసంస్థలు మార్గదర్శకులుగా నిలవాలని అందుకు తమ సంస్థ ద్వార సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియచేసారు. డా. హెచ్.ఎస్. సైని, జి ఎన్ ఐ మేనేజింగ్ డైరెక్టర్, జి ఎన్ యు వైస్ ఛాన్సలర్ తన సందేశంలో “డ్రగ్-రహిత సమాజం నిర్మాణం విద్య అవగాహనతో ప్రారంభమవుతుందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులను మానసిక, సామాజిక దృక్పథాలలోనూ తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకుసాగుతున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమం ముగింపులో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది.అందులో పాల్గొన్న వారు ఆరోగ్యకరమైన, డ్రగ్-రహిత జీవనశైలి కోసం కట్టుబడి ఉండాలని, సమాజంలో చైతన్యం తీసుకురావాలని ప్రతిజ్ఞ చేశారు. గురు నానక్ విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయం ఈ దిశగా మరిన్ని కార్యక్రమాలను కొనసాగించడానికి కట్టుబడి ఉన్నాయని యాజమాన్య ప్రతినిధులు తెలియచేసారు.



## బజారు దీక్షిత జ్ఞాపకార్థంగా నోటు పుస్తకాల పంపిణీ



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 26): ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కుమార్తె బజారు దీక్షిత ఇటీవల అకాల మరణం చెందిన సందర్భంగా, ఆమె జ్ఞాపకార్థంగా నోటు పుస్తకాలపై ఆమె చిత్రాన్ని ముద్రించి ఎలిమినేడులోని జెడ్పీహెచ్ఎస్, ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దీక్షిత స్మృతిని సజీవంగా ఉంచేందుకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య ఆమె ఉనికిని నిలిపేందుకు నిర్వహించినట్లు భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తన ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు చెప్పారు. అయితే, విధి వక్రీకరించి తన కుమార్తె దీక్షిత అకాల మరణం చెందడంతో, ఆ బాధను జీర్ణించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. “మా కుమార్తె జ్ఞాపకంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య శాశ్వతంగా నిలిచి ఉండాలనే ఆకాంక్షతో ఈ నోటు పుస్తకాలను పంపిణీ చేశాం,” అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ్మా కురుమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్, అప్పర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రమణ, హరిజనవాడ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాలశౌరి, రాజేందర్, వెంకటయ్య, అరుణశ్రీ, శ్రీలత, సుజాత, విజేందర్, విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ భిక్షపతి ధన్యవాదాలు తెలియజేశారు.



## ఇండియా-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపింది నేనే.. ట్రంప్ నోట అవే కామెంట్స్.. బీజేపీపై కాంగ్రెస్ ఫైర్!




**న్యూఢిల్లీ,:** భారత్- పాకిస్తాన్‌ల మధ్య అణు యుద్ధాన్ని నేనే ఆపానని ఇప్పటికే అనేక సార్లు ప్రకటించిన అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా మరోసారి ఇవే కామెంట్స్ చేశారు. బుధవారం నాడు నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో నాటో శిఖరాగ్ర సమావేశం కొనసాగింది. ఈ మీటింగ్ లో పాల్గొన్న ట్రంప్ ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలన్నీ తానే ఆపానంటూ క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేశారు. ఇక, ఇరాన్- ఇజ్రాయెల్, రష్యా- ఉక్రెయిన్‌ల యుద్ధాలను గురించి ప్రత్యేకంగా మాట్లాడిన ట్రంప్.. ఈ సందర్భంగా.. నేను జోక్యం చేసుకోవడంతోనే భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గిపోయాయని తెలిపారు. ఇరు దేశాలకు నేతలకు నేను వరుస ఫోన్ కాల్స్ చేయడంతోనే యుద్ధం ముగించారు అని పేర్కొన్నారు. మీరు ఒకరితో ఒకరు పోరాడితే మేం ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకోమని వారికి చెప్పాం.. భారత ప్రధాని మోడీ నాకు మంచి స్నేహితుడు .. పాక్ జనరల్ అసిఫ్ మునీర్ ఆకట్టుకునే వ్యక్తి.. వారు కూడా వాణిజ్య ఒప్పందమే కావాలని చెప్పుకొచ్చారు.. అలా మేమే ఆ అణు యుద్ధాన్ని ఆపేశామని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కామెంట్స్ పై కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ట్రంప్ మాట్లాడిన వీడియోను ఎక్స్ లో పోస్ట్ చేశారు కాంగ్రెస్ సీనియర్ నేత జై రాం రమేశ్. దీనికి మే 10వ తేదీ నుంచి ట్రంప్ ఇలా చెప్పడం 16వ సారి అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే, హస్తం పార్టీ నేత పవన్ ఖేరా కూడా.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి ప్రధాని భారత ప్రయోజనాలను తుంగలో తొక్కారని కామెంట్స్ చేశారు. కాగా, భారత్, పాక్‌ల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయం లేదని మోడీ ఇటీవల చెప్పారు. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని వెల్లడించారు. ఇందులో ఏ దేశం కూడా మధ్యవర్తిగా వ్యవహరించ లేరని తెలిపారు. ఈ విషయాన్ని తాను స్వయంగా ట్రంప్ కి ఫోన్‌లో చెప్పానని ప్రధాని మోడీ చెప్పారు.

## చైనా ముందే పాకిస్తాన్ ను ఏకిపారేసిన రాజ్ నాథ్ సింగ్




**న్యూఢిల్లీ,:** చైనాలోని కింగ్‌డావోలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశానికి భారత్ తరపున కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. అయితే, గల్వాన్ లోయలో జరిగిన ఘటన తర్వాత ఆయన బీజింగ్ లో పర్యటించడం ఇదే తొలిసారి. కాగా, భారతదేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న రాజ్‌నాథ్ సింగ్‌కు సమావేశ వేదిక దగ్గర డ్రాగన్ కంట్రీ రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇతర నాయకులతో కలిసి రాజ్ నాథ్ గ్రూప్ ఫొటో దిగారు. ఈ గ్రూప్ ఫోటో సెషన్ సమయంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కూడా అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. చైనా ముందే పాకిస్తాన్ పై తీవ్రంగా మండిపడ్డారు. ఇస్లామాబాద్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుంది.. దాన్ని అరికట్టడానికి సరిహద్దు దాటిన టెర్రరిజాన్ని నిర్వీర్యం చేయడానికి మే 7వ తేదీన ఆపరేషన్ సింధూర్ చేపట్టామని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ.. తమై తరుచూ దాడులకు పాల్పడుతున్న వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడనికి ఏమాత్రం వెనుకాడము అని తేల్చి చెప్పారు. మన యువతలో రాడికలైజేషన్ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి మనం కూడా చురుకైన చర్యలు తీసుకోవాలి అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లించారు. ఇక, షాంఘై సహకార సంస్థలోని RATS యంత్రాంగం ఈ విషయంలో అద్భుతమైన పాత్ర పోషించింది అని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అలాగే, భారతదేశం అధ్యక్షత వహించిన సమయంలో 'ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదానికి దారితీసే రాడికలైజేషన్‌ను ఎదుర్కోవడంపై ఎస్‌సీఓ దేశాధినేతల మండలి సంయుక్త ప్రకటన విడుదల చేయడం మన ఉమ్మడి నిబద్ధతకు ప్రతీక అన్నారు. మరోవైపు ఈ సమావేశం తర్వాత బీజింగ్ రక్షణ మంత్రి డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించాలని రాజ్ నాథ్ సింగ్ యోచిస్తున్నారు. చైనా-భారత్ సైనిక హాట్‌లైన్‌ను తిరిగి ప్రారంభించడంపై దృష్టి పెట్టారు. దీంతో పాటు అంతర్జాతీయ శాంతిభద్రతలను కాపాడటానికి భారత్ తన వంతు ప్రయత్నం చేస్తుంది. అయితే, ఈ రోజు చైనా అధ్యక్షతన జరుగుతున్న సమావేశంలో భారత్, పాకిస్తాన్, ఇరాన్, కజకిస్తాన్, కిర్గిజ్స్తాన్, రష్యా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ వంటి సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు.

## వైకాపాను రప్పా రప్పా పార్టీగా పేరు మార్చుకోవాలి..



**అమరావతి,:** వైకాపా చీఫ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ర్యాలీలో దళిత వ్యక్తి మరణాన్ని టీడీపీకి చెందిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఖండించారు. ఇది రాజకీయ క్రూరత్వానికి ఉదాహరణ అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ వైఎస్‌ఆర్సీ తన పేరును "రప్పా రప్పా పార్టీ"గా మార్చుకోవాలని, హింస, అక్రమాలతో మునిగిపోయిన ఆ పార్టీ గొడ్డలిని ఎన్నికల చిహ్నంగా స్వీకరించాలని ఎద్దేవా చేశారు. "వైకాపా గందరగోళానికి పర్యాయపదంగా మారింది" అని సోమిరెడ్డి జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని సింగయ్య అనే దళిత వ్యక్తి మరణించిన విషాద సంఘటనను ప్రస్తావిస్తూ అన్నారు. "అతన్ని పశ్చాత్తాపం లేకుండా పక్కకు లాగారు. ఏ విధమైన నాయకత్వం దీనికి అనుమతిస్తుందో? జగన్ నిర్లక్ష్యంగా ర్యాలీలు నిర్వహించడం ద్వారా రూ.10,000 కోట్ల మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టిని మళ్లించారని" సోమిరెడ్డి దుయ్యబట్టారు. ఇంకా సోమిరెడ్డి మాట్లాడుతూ.. "ఆ రోజు ముగ్గురు మరణించారు, ఇద్దరు చితికిపోయారు, ఒకరికి సకాలంలో వైద్య చికిత్స నిరాకరించబడింది. అయినప్పటికీ జగన్ ఒక జోక్ లాగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రక్షణ కోసం 679 మంది పోలీసులను నియమించినప్పటికీ జగన్ వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడుతున్నారనే వాదనల విశ్వసనీయతను సోమిరెడ్డి ప్రశ్నించారు. "మీరు ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసి, ఆపై మీకు భద్రత లేదని చెప్పుకోవడం కపటత్వానికి పరాకాష్ట" అని అన్నారు. సింగయ్య మరణ కేసులో జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకోవాలని, ఇది దళిత హక్కుల స్పష్టమైన ఉల్లంఘన అని ఆయన డిమాండ్ చేశారు. "డాక్టర్ సుధాకర్ నుండి సింగయ్య వరకు, విస్మరించబడిన దళిత బాధితుల జాబితా పెరుగుతోంది. వైఎస్‌ఆర్సీ ఇకపై సంక్షేమం లేదా పురోగతిని సూచించదు. ఇది ఇప్పుడు హింస, భయంను సూచిస్తుంది. అందుకే వైకాపాను "రప్పా రప్పా పార్టీ అనే పేరు మార్చుకోవాలని.. అదే సముచితమైన పేరు" అని సోమిరెడ్డి ముగించారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం.. నదిలో పడిన బస్సు



**న్యూఢిల్లీ,:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. అదుపు తప్పిన బస్సు.. అలకనంద నదిలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. 10 మంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రుద్ర ప్రయాగ్ జిల్లా ఘోల్తీర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 18 మంది ఉన్నట్లు సమాచారం. పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో నది పొంగిపొర్లుతుంది. దీంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది. యుద్ధ ప్రాతిపదికన సహాయక, రక్షణ చర్యలు చేపడుతున్నాయని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు.

# అంతరిక్షంలో మనవాడు!



నాలుగు దశాబ్దాల అనంతరం రోదసి నుంచి భారతీయ స్వరం మోగింది. మన వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు అమెరికా, పోలెండ్, హంగేరీలకు చెందిన మరో ముగ్గురు వ్యోమగాములు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 12.01 నిమిషానికి 28 గంటల అంతరిక్షయాత్ర ప్రారంభించారు. వీరు అంతరిక్షంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)కు చేరుకుని 14 రోజులపాటు దాదాపు 60 పరిశోధనలు చేస్తారు. 'మేం భూకక్ష్యలో తిరుగుతున్నాం. భారత మానవ అంతరిక్ష కార్యక్రమం మొదలైంద'ంటూ శుభాంశు శుక్లా పంపిన సందేశం ఈ మొత్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న శాస్త్రవేత్తల్లో భావోద్వేగం కలిగించింది. ఎప్పుడో 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష యాత్ర చేశాక భారత్ నుంచి మరొకరు వెళ్లటం ఇదే ప్రథమం. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ యాత్ర ప్రారంభూ మైంది. గంటకు 28,000 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఐఎస్‌ఎస్... ప్రతి 90 నిమిషాలకూ భూకక్ష్యలో ఒక రౌండ్ పూర్తిచేస్తుంది. ఆ కారణంగా మన శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు రోజూ 16 సూర్యోదయాలనూ, 16 సూర్యాస్తమయాలనూ వీక్షిస్తారు. అవనిపై ఎలావున్నా అంతరిక్షంలో దేశాల మధ్య ఇంతవరకూ కొనసాగుతున్న సహకారానికీ, సమన్వయానికీ ఐఎస్‌ఎస్ ఒక ప్రతీక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా, రష్యా సంస్థ రోస్‌కాస్మోస్, జపాన్ సంస్థ జాక్సా, కెనడా అంతరిక్ష సంస్థ సీఎస్‌ఏలు ఉమ్మడిగా ఐఎస్‌ఎస్ నిర్మాణానికి ముందుకు కదిలాయి. అంతరిక్షంలో ప్రపంచ దేశాలన్నీ పరస్పరం సహకరించుకోవాలని, దాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలని, అక్కడి పరిశోధనల ఫలితాలు సమస్త మాన వాళికి అందించాలన్న లక్ష్యాలతో ఐఎస్‌ఎస్‌కు అంకురార్పణ జరిగింది. రెండున్నర దశాబ్దాల క్రితం గనుక ఇదంతా కుదిరింది. వర్తమానంలో ఇది సాధ్యమయ్యేదా? ప్రఖ్యాత సైన్స్ ఫిక్షన్ రచయిత ఆర్థర్ సి. క్లార్క్ చాన్నాళ్ల క్రితం 'ఈ విశాల విశ్వంలో రెండే రెండు సంభావ్యతలుంటాయి... అవి-మానవాళి ఒంటరైనా కావాలి లేదా కాకపోవాలి' అన్నారు. సకల అంతరిక్ష యాత్రల సారాంశం దాన్ని ఛేదించటమే. ఈ క్రమంలో ఐఎస్‌ఎస్ ఒక సాధనం. ప్రయోగశాలగా, భిన్న సాంకేతికతల నిగ్గుతేల్చేదిగా భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో సేవలందిస్తున్న ఐఎస్‌ఎస్ ఇప్పటికి భిన్న శాస్త్రాల్లో 4,000 ప్రయోగాలకు వేదికైంది. జీవశాస్త్రం మొదలుకొని ఔషధాల వరకూ... భూ విజ్ఞాన శాస్త్రాలు మొదలుకొని భౌతిక శాస్త్రం వరకూ... పర్యావరణ పర్యవేక్షణ నుంచి అంతరిక్ష అన్వేషణ వరకూ ఎన్నెన్నో అంశాల్లో ఐఎస్‌ఎస్ వ్యోమగాములకు తోడ్పాటునందిస్తోంది. గురుత్వాకర్షణ శక్తి బలంగావుండే భూ వాతావరణంలో కొన్ని కొన్ని పరిశోధ నలు అసాధ్యమవుతాయి. అత్యంత సూక్ష్మ గురుత్వాకర్షణ కలిగి భారరహిత స్థితిలో ఉండే ఐఎస్‌ఎస్‌లో సంక్లిష్టమైన పరిశోధనలూ, ప్రయోగాలూ చేయటం, వాటినుంచి ఫలితాలు రాబట్టడం ఎంతో సులభం. ఇవి మనిషి జీవితాన్ని సుఖవంతం చేయగల అనేక సృజనాత్మక సాంకేతికతల ఆవిష్కరణకు తోడ్పడ్డాయి. కమ్యూనికేషన్ల రంగంలో, వనరుల యాజమాన్య నిర్వహణలో, తాగు నీరు స్వచ్ఛతకు వినియోగించే సాంకేతికతల రూపకల్పనలో, అంతరిక్ష యాత్రకు పనికొచ్చే అధు నాతన సాంకేతికతల అభివృద్ధిలో ఈ పరిశోధనలు ఉపయోగపడ్డాయి. అంతేకాదు... మానవాళి భవిష్యత్తు అంతరిక్ష అన్వేషణలకు ఐఎస్‌ఎస్ వేదికవుతున్నది. ఐఎస్‌ఎస్ భూమ్మీద రూపొందించి ప్రయోగించింది కాదు. అది కొన్ని రోజుల్లోనో, నెలల్లోనో పూర్తయినది కూడా కాదు. అందుకు దాదాపు పదమూడేళ్లు పట్టింది. అందులోని విడిభాగాల్లో ఎవరేమి తయారుచేయాలో, ఎప్పుడు పట్టుకెళ్లాలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోగా, 1998 నవంబర్‌లో మొదలుపెట్టి 2011 వరకూ పునర్వినియోగ అంతరిక్ష నౌకలద్వారా, రష్యన్ రాకెట్ల ద్వారా 30 దఫాలు వందకుపైగా ఐఎస్‌ఎస్ విడిభాగాలు, సౌరశక్తి ప్యానెళ్లు, కేబుళ్లు వగైరాలు చేర్చారు. వ్యోమగాములు స్పేస్‌వాక్ చేస్తూ ఈ కేంద్రానికి రూపకల్పన చేశారు. నిద్రపోవటానికీ, తిండికీ, వ్యాయామాలకూ, పరిశోధనలకూ ఇక్కడి నుంచి ప్రయోగించిన మాడ్యూళ్లు తోడ్పడ్డాయి. మొదట్లో ఇది గరిష్ఠంగా 2020 వరకూ పనిచేయొచ్చని అంచనా వేయగా ఇప్పటికీ నిక్షేపంలా ఉంది. తాజా అంచనా ప్రకారం 2030తో దీని జీవితకాలం పూర్తవుతుందని, ఆ తర్వాత కక్ష్య తప్పించి నేలపై పడేవిధంగా చర్యలు తీసుకోవచ్చని భావిస్తున్నారు. కానీ ట్రంప్ ఏలుబడి మొదల య్యాక 2030 కన్నా ముందే దాన్ని దించేయాలని ఎలాన్ మస్క్ వాదించటం మొదలుపెట్టారు. ప్రస్తుతం మస్క్ స్థానమేమిటన్న దాన్నిబట్టి ఐఎస్‌ఎస్ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. మామూలుగా దూరప్రాంతాలకు వెళ్లినప్పుడే ఇంటిల్లిపాదీ ఎంతో భావోద్వేగానికి లోనవు తారు. అంతరిక్ష యాత్రంటే చెప్పేదేముంది? అందులో సాహసమూ, సమస్యలూ కలగలిసి ఉంటాయి. ఎన్నో త్యాగాలకు సిద్ధపడాలి. శిక్షణ కోసం అయినవాళ్లకు దూరంగా ఉండాలి. కష్టతరమైన వ్యాయామాలు తప్పనిసరి. శుభాంశు వీటన్నిటినీ తట్టుకుని నిలబడ్డాడు. వాయుసేన నుంచి అంతరిక్షయాత్ర వైపు అడుగులేశాడు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టు ఇప్పుడు 140 కోట్లమంది భారతీయుల ఆకాంక్షలనూ, నమ్మకాలనూ మోసుకెళ్లాడు. యువతకు స్ఫూర్తిగా నిలిచాడు. శుభాంశు యాత్ర దిగ్విజయం కావాలని, మరో ముగ్గురితో కలిసి ఆయన సాగించే ప్రయోగాలూ, పరిశోధనలూ మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలని దేశ పౌరులంతా ఆకాంక్షిస్తున్నారు.

# గద్దర్ అవార్డుల్లో ఏదీ పారదర్శకత?




ఇటీవల జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్' కార్యక్రమం ఒక విషయం స్పష్టంగా చూపింది. గద్దర్ పేరుతో అన్నీ విభాగాల అవార్డులకూ పేర్లు పెట్టడం ఘోరమైన పొరపాటు. గద్దర్ విప్లవాత్మక ఆలోచనలకు విరుద్ధమైన చిత్రాలకు అవార్డులు ఇస్తే, అది గద్దర్ వారసత్వాన్ని అవమానించడమే కాక, ఆయనను స్మరించడంలో ఉండే సారాన్ని మసకబార్చేపనిగా మారుతుంది. పలుమార్లు హెచ్చరికలివ్వబడినప్పటికీ ప్రజాభిప్రాయాన్ని తృణప్రాయంగా పట్టించుకోకుండా ప్రభుత్వం ముందుకు పోయింది. జ్యూరీ ఎంపికనుండి అవార్డుల నిర్ణయాల వరకూ ఈ కార్యక్రమమంతా తెలంగాణ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచింది. ఈ ప్రక్రియ అంతా పారదర్శకతలేకుండా, అనేక విరుద్ధతలతో నిండినదిగా ఉంది. దీనిని సమీక్షించకుండా వదిలేస్తే, ఇది రాష్ట్ర సాంస్కృతిక రంగంలో శాశ్వత మచ్చగా మిగిలిపోతుంది. అంతేకాదు, ఇది బాధ్యత వహించేవారి సామర్థ్యం, నైతికతలపై కూడా తీవ్రమైన సందేహాలు కలిగిస్తోంది. ఉదాహరణకు, పుష్పా 2 చిత్రంలోని స్మగ్లర్ పాత్రకు అవార్డు ఇచ్చారు. ఈ సినిమాలో అసభ్యతలు, పోలీసుల్ని దూషించే ఘట్టాలు ఉన్నాయి. దీనిద్వారా మన యువతకు ఏ సందేశం ఇస్తున్నాం? ఏ విలువలు మిగులుస్తున్నాం? ఇది అక్రమతను, అసభ్యతను, చట్టవ్యతిరేకతను ప్రోత్సహించడమే కదా? ఇది గద్దర్ పేరుతో జరగాల్సిన కార్యక్రమమా? ఇంకో తీవ్రమైన విషయమేమిటంటే -రజాకార్ అనే సినిమాకు రాష్ట్ర అవార్డు ఇవ్వడం. ఈ చిత్రం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించిందని, మత విద్వేషాలను ప్రేరేపించేలా ఉన్నదని చరిత్రకారులు, రచయితలు విమర్శించారు. అలాంటి సినిమాకి చారిత్రక చిత్రం విభాగంలో అవార్డు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం వక్రీకృత చరిత్రను సమర్థించినట్లైంది. ఇది గద్దర్ లాంటి విప్లవాత్మక నాయకుడి పేరుతో జరిగిందంటే, అది మరింత దురదృష్టకరం. తాము సెక్యులర్ విలువలకు కట్టుబడి ఉన్నామని చెప్పుకునే పార్టీకే ఇది చారిత్రక అపసవ్యంగా నిలుస్తుంది. అవార్డు కమిటీ సభ్యులలో ఒకరైన గేయ రచయిత 'షామ్' కూడా అదే సినిమాకు పనిచేయడం మరొక పెద్ద నైతిక ఉల్లంఘన. జ్యూరీగా పనిచేస్తూ, తనకు సంబంధించిన సినిమాకు పురస్కారం రావడం ద్వారా ఆ ప్రక్రియకు విశ్వసనీయతే మిగలదు. ఇంకో ఉదాహరణ అవార్డు కార్యక్రమానికి ఒకరోజు ముందు, తెలంగాణ మంత్రివర్గ సభ్యుని సోదరుడైన పొన్నం రవిచంద్రను ఉత్తమ విమర్శకుడిగా ప్రకటించడం. అసలు ఆ విభాగానికి ముందుగా ఏ దరఖాస్తులూ లేవని ప్రకటించారు. మరి ఒక రోజులోనే ఆయన పేరు ఎలా వచ్చిందీ? ఇది అవార్డు నిబంధనలకు, విధివిధానాలకు విరుద్ధమే కాక, అవార్డులు ఎలా యాదృచ్ఛికంగా నిశ్చయించబడుతున్నా యన్నదానికి ఉదాహరణ. అలాగే, ఉర్దూ సినిమాలకోసం సరైన జ్యూరీని ఏర్పాటు చేయలేదన్నది మరొక ప్రధాన సమస్య. గత పదేళ్లలో ఒక్క ఉర్దూ సినిమాకూ అవార్డు ప్రకటించలేదు ఎందుకు?. ఉర్దూ భాషా పరిజ్ఞానం లేని జ్యూరీతో ఎలా న్యాయం జరుగుతుంది?. ఇవన్నీ కాకుండా, అసలు అవార్డు ప్రక్రియనే అవగాహనారాహిత్యంగా మొదలయింది. పద్మ అవార్డులు, జాతీయ ఫిలిం అవార్డులు, అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్ అన్నీ స్పష్టమైన దరఖాస్తుల పద్ధతిలో, పారదర్శకంగా నిర్వహించబడతాయి. కానీ తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్‌డిసి) మాత్రం 2024లో సెన్సార్ అయిన చిత్రాలకే దరఖాస్తులు ఆహ్వానించింది. గత పదేళ్లలో(జూన్ 2, 2014 నుంచి డిసెంబర్ 31, 2023 వరకు) వచ్చిన సినిమాలకైతే దరఖాస్తే తీసుకోలేదు. అలాంటప్పుడు సెన్సార్ అయిన సినిమాలన్నీ చూసి నిర్ణయించవలసి ఉంటుంది. ఇంకో ఆందోళన కలిగించే విషయం 2014నుండి 2023 వరకు అవార్డులు కేవలం నిర్మాతలకే ఇవ్వబడ్డాయి. అసలు సినిమాలు చూసే పనే చేయలేదు. ఆ సినిమాల కళాకారులు, సాంకేతిక నిపుణుల్ని పూర్తిగా పక్కనపెట్టారు. టిఎఫ్‌డిసి ఛైర్మన్ స్వయంగా నిర్మాత కావడం ఈ ప్రక్రియను మరింత అనుమానాస్పదంగా చేస్తుంది. ఇది అసలు కళను గౌరవించడం కాదు పెట్టుబడిదారుల్ని ప్రోత్సహించే వ్యవస్థగా మారిపోయింది. ప్రజాధనం, కళా ప్రేరణకు వాడాలి కానీ, లోపాయికారి వర్గాలకు లబ్ధి చేకూర్చటానికి కాదు. ఇంకా, టిఎఫ్‌డిసి ఛైర్మన్‌కు సంబంధిత నాలుగు చిత్రాలు (శతమానం భవతి, మహర్షి, ఫిదా, బలగం) అవార్డులకు ఎంపికవడం, వాటిలో రెండింటిలో జ్యూరీ హెడ్ జయసుధ నటించడమూ తగిన విధాన ఉల్లంఘనలే. అసలు అధికారిక జ్యూరీ ఉన్నా, ఎందుకు మరో జ్యూరీ వేసారు? ఆ కొత్త జ్యూరీ సినిమాలు చూసిందా? నిబంధనల ప్రకారం టిఎఫ్‌డిసి అధికారులకు సంబంధిత సినిమాలను అవార్డుల పోటీలో అర్హత కలిగించకూడదు. ఇది నిబంధనల ఉల్లంఘనే!. ఇంకా చాలా మంచి సినిమాలు, ముఖ్యంగా తెలంగాణ సినిమాలు పూర్తిగా విస్మరించబడ్డాయి. 15 -20 రోజుల్లోనే అన్ని సినిమాలు చూడడం అసాధ్యం. ఇది పూర్వనిర్దేశిత పక్షపాతంతో కూడిన వ్యవస్థ అని చెప్పక తప్పదు. అలాగే షార్ట్ ఫిలిం విభాగానికి దరఖాస్తులు తీసుకున్నా, అవార్డులు ఎవరికి ఇచ్చారో వేడుకలో ప్రకటించలేదు. ఇది మరీ అన్యాయం! తొందరపడి, జనం మనసు గెలవాలనే ఉద్దేశంతో చేసిన ఈ వేడుక, ఖర్చులన్నీ ప్రజాధనంతో నిర్వహించినా, విశ్వసనీయతను కోల్పోయింది. ప్రజల ప్రశంసకన్నా వ్యతిరేకతే ఎక్కువగా ఎదుర్కొంది. మంచి మార్గం ఏమిటంటే మొదటగా తెలంగాణ ఫిలిం పాలసీని ఏర్పాటు చేయాలి. గద్దర్ ఆశయాలకు అనుగుణంగా ఉన్న చిత్రాలను ప్రోత్సహించాలి. అప్పుడు ఇచ్చే అవార్డులు నిజమైన గౌరవంగా నిలుస్తాయి. ప్రస్తుతంగా ఎంపిక చేసిన ఏ సినిమా గద్దర్ ఆలోచనలతో సంబంధం లేదు. మరి, ఈ విధంగా ఈ సినిమాల ఎంపికను ఎలా ఆయనకు నివాళిగా చెప్పగలం? కాబట్టి, ఈ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని తిరిగి పొందడానికి, గద్దర్ గౌరవాన్ని కాపాడటానికి ఈ సూచనలు అమలు చేయాలి: 2014 జూన్ 2 నుంచి 2023 డిసెంబర్ 31 మధ్య విడుదలైన సినిమాల కోసం తక్షణమే టిఎఫ్‌డిసి దరఖాస్తులను ఆహ్వానించాలి. కొత్త, స్వతంత్ర జ్యూరీని సినీ దర్శకులు, రచయితలు, విమర్శకులు, సీనియర్ మేధావులతో నియమించాలి. ఆ దశాబ్దపు సినిమాలన్నీ, అలాగే 2024 దరఖాస్తు చేసిన సినిమాలు పారదర్శకంగా మళ్లీ కొత్త జ్యూరీ చూడాలి. చూసి, నాణ్యత, సాంస్కృతిక విలువల ఆధారంగా అవార్డులు ఇవ్వాలి. ఈ విమర్శను దాడిగా కాకుండా, రాష్ట్రం, తెలంగాణ కళాసంస్కృతి పట్ల మమకారంతో చెప్పిన విజ్ఞప్తిగా స్వీకరించాలి. నేను ఒక చిత్రదర్శకుడిగా, తెలంగాణ ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా, ఈ రాష్ట్ర కళావారసత్వం, ప్రతిష్ఠను నిలబెట్టాలనే ధ్యేయంతో సూచిస్తున్నాను.

# ఆడియోలు వినిపిస్తూ... పత్రాలు చూపిస్తూ!

### ఫోన్ ట్యాపింగ్ కేసులో వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్న సిట్

### నిందితులు, బాధితులను ఎదురెదురుగా పెట్టి వాంగ్మూలాల నమోదు

హైదరాబాద్/బంజారాహిల్స్: అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. బాధితుల్ని సాక్షులుగా పరిగణిస్తూ వారినుంచి వాంగ్మూలాలు సేకరించడంతో పాటు వాళ్లు కచ్చితంగా న్యాయస్థానం వరకు వచ్చి సాక్ష్యం చెప్పేలా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా వారి ఫోన్లు ఎలా ట్యాప్ అయ్యాయో చూపిస్తోంది. నేతలతో పాటు వారి కుటుంబీకులు, అనుచరుల సంభాషణల ఆడియోలను వినిపిస్తూ, సంబంధిత పత్రాలను చూపిస్తూ వాంగ్మూలాలు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 2023 నవంబర్ 15 నుంచి 30 మధ్యే ప్రభాకర్‌రావు నేతృత్వంలోని ఎస్‌ఐబీ 4,013 ఫోన్లపై నిఘా ఉంచినట్లు సిట్ గుర్తించింది. వీటిలో 618 రాజకీయ నాయకులకు సంబంధించినవిగా తేల్చింది. మరోపక్క కేసులో మరో నిందితుడు ప్రణీత్‌రావు ఫోన్ నుంచి సిట్ అధికారులు కొన్ని ఆడియోలు సేకరించారు. వాస్తవానికి రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే ప్రభాకర్‌రావుతో పాటు ఆయన టీమ్ మొత్తం తమ ఫోన్లలో ఉన్న డేటాను డిలీట్ చేయడంతో పాటు ఫోన్లను ధ్వంసం చేసింది. అయితే ప్రణీత్‌కు సంబంధించిన ఓ ఫోన్‌లో మాత్రం డేటా డిలీట్ కాకపోవడంతో అది సిట్ చేతికి చిక్కింది. రాజకీయ నాయకులతో పాటు వారి సంబంధీకుల ఫోన్లను ట్యాప్ చేసిన ప్రణీత్ ఆ ఆడియోలను 'పెద్దలకు' షేర్ చేసినట్లు సిట్ అనుమానిస్తోంది. ప్రస్తుతం సిట్ సాక్షులకు ఈ ఆడియోలను వినిపించడంతో పాటు వివిధ లేఖల్ని చూపిస్తోంది. ఆ తర్వాతే వివిధ అంశాలను ప్రశ్నిస్తూ వారి వాంగ్మూలం నమోదు చేస్తోంది. కొందరు సాక్షులు, నిందితుల్ని ఎదురెదురుగా పెట్టి స్టేట్‌మెంట్లు తీసుకుంటోంది.



### అప్పటి ప్రభుత్వం దిగజారి వ్యవహరించింది..

ప్రణీత్‌రావు బుధవారం మరోసారి సిట్ ఎదుట హాజరుయ్యారు. తెలంగాణ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీమ్ ఖురేషీ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో పాటు కామారెడ్డికి చెందిన వివిధ పార్టీల నేతలు సిట్ ఎదుట హాజరై వాంగ్మూలాలు ఇచ్చారు. కాగా ఫహీమ్ ఖురేషీ మీడియాతో మాట్లాడుతూ.. 'నా ఫోన్ ట్యాప్ అయిందని డీసీపీ నుంచి సమాచారం అందింది. నా ఫోన్‌తో పాటు నా భార్య, డ్రైవర్ ఫోన్లనూ ట్యాప్ చేశారు. అధికారం కోసం నీచానికి దిగజారారు. బహుశా ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్న సమాచారంతోనే ఎన్నికల ముందు నాపై చాలా ఒత్తిడి తెచ్చారు..' అని చెప్పారు. బల్మూరి వెంకట్ మాట్లాడుతూ..'బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాజకీయాల కోసం నీచానికి దిగజారింది. తల్లి, పిల్ల అనే తేడా లేకుండా అందరి ఫోన్లు ట్యాప్ చేసింది. మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసింది..' అని చెప్పారు. కాగా 2023 ఎన్నికల సమయంలో ప్రభాకర్‌రావు కామారెడ్డిలో ప్రత్యేకంగా ఓ మినీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మరీ ట్యాపింగ్ చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బుధవారం వరకు దాదాపు 235 మంది వాంగ్మూలాలను సిట్ నమోదు చేసినట్లు తెలిసింది.

# సీఎం రేవంత్‌కు జాగృతి తరపున అవినీతి చక్రవర్తి బిరుదు ఇస్తున్నాం: కవిత



**హైదరాబాద్, :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 20 నెలల్లో రూ.2 లక్షల కోట్ల అప్పు తెచ్చిన సీఎం రేవంత్‌కు శుభాకాంక్షలు. ఆర్ఈసీ సంస్థ నుంచి కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అప్పులు తీసుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో అప్పులు కడుతున్నారని సర్టిఫికెట్ ఇచ్చారు. 2030 వరకు కిస్తీలు కడతామని కేసీఆర్ చెప్పారు. దీనిపై రేవంత్ ప్రభుత్వం 2040 వరకు రీషెడ్యూల్ చేయాలని లేఖ రాసింది. మరో వైపు ఆర్ఈసీ సంస్థకు 2024 నుంచి కిస్తీలు కట్టడం లేదని ఆ సంస్థ లేఖ రాసింది. నాన్ పే కస్టమర్‌గా ప్రకటిస్తామని ఆర్ఈసీ సంస్థ ఆ లేఖలో తెలిపిందని..ఎమ్మెల్సీ కవిత అన్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కిస్తీలు కట్టకపోగా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదు..అని కవిత వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి జాగృతి తరపున అవినీతి చక్రవరి బిరుదు ఇస్తున్నాం. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం కాకుండానే కాంట్రాక్టు సంస్థలకు అడ్వాన్సులు చెల్లించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం సహా ఐదు గ్రామాలకు అన్యాయం జరుగుతుంది. 2024 జులై 6న ప్రగతి భవన్‌లో సీఎం చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ తర్వాతనే బనకచర్ల ప్రాజెక్టు పనులు ప్రారంభం అయ్యాయి. చంద్రబాబు తన అనుభవంతో గోదావరి, కావేరి లింక్ పేరుతో నీళ్లు తరలిస్తున్నారు. సీఎం రేవంత్ సర్కార్ మొద్దు నిద్రతో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది..అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# నిజమైన ప్రమాదం మతానికి కాదు తమిళనాడులోని ఎన్డీయే కూటమికి



**న్యూఢిల్లీ,:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గురువారం (జూన్ 269న) బీజేపీ-ఏఐఏడిఎంకేలపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మతం ప్రమాదంలో ఉందని పదే పదే చెబుతూ రాష్ట్ర ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మధురైలో జరిగిన మురుగన్ సమావేశం తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అక్కడ అనేక మంది కమలం పార్టీ నాయకులు కులం, మతం పేరుతో తమిళనాడు ప్రజలను విభజించడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ పార్టీ జాతీయ, ప్రజా కేంద్రీకృత అంశాలను హైలైట్ చేస్తుండగా.. బీజేపీ, అన్నా డీఎంకే పార్టీలు మతంపై దృష్టి పెట్టాయని సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. ఇక, ప్రజలను ఆకర్షించడానికి వారు మిస్డ్ కాల్స్ లాంటి జిమ్మిక్కులను ప్రయత్నించారని సీఎం స్టాలిన్ తెలిపారు. అది పని చేయకపోవడంతో.. వారు ఇప్పుడు దేవుని పేరును దుర్వినియోగం చేయడం ప్రారంభించారని ఆరోపించారు. కానీ ఇది తమిళనాడు, పెరియార్ భూమి.. రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమి మోసపూరితమైన భక్తికి పడిపోరని చెప్పారు. అన్ని మతాల సంక్షేమం కోసం డీఎంకే ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. గత నాలుగు సంవత్సరాలలో 3,000 దేవాలయాలకు కుంభాభిషేకం నిర్వహించామని తెలిపారు. చర్చిలు, మసీదుల అభివృద్ధి కోసం రూ. 84 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. మత రాజకీయాలు చేస్తున్న వారు దీనిని సహించలేకపోతున్నారు.. మురుగన్ సదస్సులో పెరియార్- అన్నాదురై అవమానించబడినా.. అన్నాడీఎంకే పార్టీ మౌనంగా ఉండటాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. అయితే, ఎన్డీయే కూటమిని మనం ఇప్పుడు ఆపకపోతే, రేపు వారు తమిళనాడును కుల, మతల మధ్య చిచ్చు పెట్టి అధికారంలోకి వస్తారని సీఎం ఎంకే స్టాలిన్ హెచ్చరించారు. బీజేపీ- అన్నా డీఎంకే కూటమికి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రాలపై భారం పడేలా రూపొందించబడ్డాయని ఆరోపించారు. తమిళనాడుకు రావాల్సిన రూ. 1.70 లక్షలు నిధుల్లో.. 40 శాతం రాష్ట్రం భరించాల్సిందేన్నారు. బీజేపీ పాలిన రాష్ట్రాలు కానీ వాటికి నిధులు సరిగ్గా ఇవ్వబడవు అని గతంలో ఓ కేంద్రమంత్రి అన్నారని గుర్తు చేశారు. కాగా, నిజమైన ప్రమాదం మతానికి కాదు, తమిళనాడులోని ఎన్డీయే కూటమికే అని ఎంకే స్టాలిన్ వెల్లడించారు.

# ముఖ్యమంత్రి స్థానంపై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్: తెలంగాణలో ముఖ్యమంత్రి స్థానంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మూడేళ్లు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారు.. ఆయన దిగిపోయాక నేను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తాను అంటూ కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేసి కేసీఆర్ కూతురు మినహా ఆమెకు ఉన్న అర్హత ఏంటి? అని ప్రశ్నించారు. తాజాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కోసం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. వచ్చే ఐదేళ్ల కోసం ఇప్పటికే తన అప్పీల్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ముందు ఉంచారు. వచ్చే తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావాలనే టార్గెట్‌తో నేను పనిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగా రేవంత్ దిగిపోయాక.. నేను ముఖ్యమంత్రి స్థానం కోసం ప్రయత్నిస్తాను. ప్రజల దగ్గర అప్లికేషన్ పెడతాను. బీఆర్ఎస్ ప్రభుత్వం అంతా ఫోన్ ట్యాపింగ్‌తోనే నడిచింది. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరు ఏం చేస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిఘా పెట్టారు. నా ఫోన్ ట్యాప్ అయిందని చాలా సార్లు చెప్పారు.. పోలీసులే మాకు చెప్పేవారు. గత పదేళ్లు బీఆర్ఎస్.. పరిపాలనను గాలికొదిలేసి ఫోన్ ట్యాపింగ్ మీదే పడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ట్యాపింగ్‌తోనే పరిపాలన చేశారు. భార్యాభర్తలు మాట్లాడుకునే విషయాలు రికార్డు చేశారు. కవిత వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి. కవిత ఓవరాక్షన్ చేస్తున్నారు.. అంత అవసరం లేదు. కేసీఆర్ కూతురు మినహా మీకు ఉన్న అర్హత ఏంటి. కేసీఆర్, కేటీఆర్ రిజెక్ట్ చేసినా పొలిటికల్ ఇమేజ్ కోసం కవిత ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ స్థాయి ఒక్కటే. వారిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తే అర్థం ఉంది.. కవిత స్థాయి ఏంటి?. కవిత ఒక మాఫియా డాన్ అయిపోయింది. ఆమె వల్ల కేజ్రీవాల్, సిసోడియా ఖతమైపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధు 5,6 నెలలకు వేసేవారు. మా ప్రభుత్వంలో 9 రోజుల్లోనే 9వేల కోట్లు జమ చేసాం. వారు చేయలేని పని కాంగ్రెస్ చేసిందనే అసూయతో హరీష్ రావు మాపై విమర్శలు చేస్తున్నారు' అంటూ వ్యాఖ్యలు చేశారు.ు

# ఆందోళనల్లో 8 మంది మృతి.. 400 మందికిపైగా గాయాలు




కెన్యా : బుధవారం కెన్యా వీధుల్లో జరిగిన నిరసన ప్రదర్శనల్లో ఎనిమింది మంది మృతి చెందారు. 400 మందికి పైగా గాయాలయ్యాయి. ఈ విషయాన్ని కెన్యా జాతీయ మానవ హక్కుల కమిషన్ (కెఎన్‌సిహెచ్‌ఆర్) వెల్లడించింది. గతేడాది జూన్ 25న కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ప్రజలపై మరిన్ని ఆర్థికభారాలు మోపే విధంగా బిల్లును తెచ్చారు. ప్రజలపై విపరీతంగా పన్నులు మోపే ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రజలందరూ నిరసనలకు దిగారు. ఈ నిరసనల్లో 39 మంది మృతి చెందారు. 360 మంది గాయాలపాలయ్యారు. గతేడాది జరిగిన రోజును స్మరించుకోవడానికి ప్రజలు జూన్ 25 బుధవారం వీధుల్లోకొచ్చి నిరసన చేశారు. నిరసనకారుల్ని అదుపు చేయడానికి పోలీసులు జలఫిరంగులను, భాష్పవాయువును ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ముళ్ల కంచెలతో బారికేడ్లను ఏర్పాటు చేశారు. పార్లమెంటుకు వెళ్లే మార్గాలన్నీ బ్లాక్ చేశారు. ఈ ఆందోళనల్లో ఎక్కువగా యువకులే పాల్గొన్నారు. యువకుల ఆందోళనలతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆందోళనల్లో పాల్గొన్నవారిలో ఎనిమిది మృతి చెందారు. ఈ ఆందోళనల్లో పోలీసు అధికారులు, జర్నలిస్టులకు తీవ్ర గాయాలయ్యాయి.

# ఆ ఐదింటిలో... టాప్-10లో భారత్

## కీలక సాంకేతిక రంగాల పోటీలో ముందంజ

## ఏఐ, అంతరిక్ష విభాగాల్లో మెరుగైన స్థానం

## హార్వర్డ్ కెన్నడీ స్కూల్ నివేదికలో వెల్లడి



స్పెషల్ డెస్క్ : కీలకమైన ఐదు ప్రధాన సాంకేతిక రంగాల్లో భారత్ టాప్-10లో చోటు సంపాదించింది. ఈ రంగాల్లో ప్రపంచంలోని 25 ప్రధాన దేశాల సామర్థ్యాలను తెలియజేస్తూ హార్వర్డ్ కెన్నడీ స్కూల్‌కు చెందిన బెల్ఫర్ సెంటర్ ఫర్ సైన్స్అండ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇండెక్స్' అనే సూచీని రూపొందించింది. ఏఐ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్స్, అంతరిక్షం, క్వాంటమ్ టెక్నాలజీ విభాగాల్లో దేశాల తయారీ సామర్థ్యం, సాంకేతిక పురోగతి, ప్రభుత్వ నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరుల వంటి అంశాల ఆధారంగా దేశాలకు స్థానాలు కేటాయించారు.

### ఏఐలో దూసుకుపోతూ..

కృత్రిమ మేధ విభాగంలో భారత్ దూసుకుపోతోందని చెప్పాలి. దేశంలో ఏఐ వినియోగం.. అమెరికా, యూకేలతో పోలిస్తే ఎక్కువగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారుల్లో 90% మంది ఏదో ఒక విధంగా ఏఐని వాడుతున్నారు. దేశంలో ఏఐ యూజర్ల సంఖ్య 72 కోట్లు దాటింది. 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇండెక్స్' ఏఐ విభాగంలో జపాన్ , తైవాన్ , దక్షిణ కొరియా కంటే మనం ముందున్నాం. బయో టెక్నాలజీ రంగంలో ప్రపంచంలో భారత్ అగ్రదేశాల సరసన చోటు దక్కించుకుంది. వ్యాక్సిన్ల ఉత్పత్తిలో మనమే ప్రపంచంలో నంబర్ వన్. ఈ సూచీలోని బయోటెక్నాలజీ విభాగంలో ఫ్రాన్స్, తైవాన్ , దక్షిణ కొరియాలను మనం అధిగమించాం

### సిలికాన్ వేఫర్ల ఉత్పత్తిలో..

సెమీకండక్టర్ల తయారీలో వాడే సిలికాన్ వేఫర్ల ఉత్పత్తిలో ప్రపంచంలో మనం మూడో స్థానంలో ఉన్నాం. ప్రపంచ చిప్ వినియోగంలో 10 శాతం వాటా భారత్ కైవసం చేసుకుంది. చిప్ డిజైన్ సౌకర్యాలలో ప్రపంచంలో 7% మాత్రమే భారత్ కలిగి ఉన్నప్పటికీ.. ప్రపంచంలోని డిజైన్ ఇంజనీర్లలో దాదాపు 20% మంది భారత్‌లోనే ఉన్నారు. వీరిలో అత్యధికులు యూఎస్, యూరప్ సంస్థల కోసం పనిచేస్తున్నారు. ఈ సూచీలో సెమీకండక్టర్స్ విభాగంలో మనం ఫ్రాన్స్‌కంటే ముందున్నాం.

### 5వ అతిపెద్ద సంస్థగా ఇస్రో

అంతరిక్ష పరిశోధనలో ప్రపంచంలో 5వ అతిపెద్ద సంస్థగా ఇస్రో చోటు సంపాదించింది. ప్రపంచంలో మొదటి ప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక 'మంగళ్‌యాన్' ప్రాజెక్టు ద్వారా అంగారకుడిపైకి అడుగుపెట్టిన దేశం భారత్. ఈ సూచీలో అంతరిక్ష విభాగంలో జపాన్ , దక్షిణ కొరియా, తైవాన్ కంటే మనదేశం ముందుంది. క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించి అత్యధిక పేటెంట్లకు దరఖాస్తు చేసిన దేశాల్లో మనదేశం 9వ స్థానంలో ఉంది. ఈ సూచీలో క్వాంటమ్ టెక్నాలజీలో తైవాన్, దక్షిణ కొరియాలను భారత్ మించిపోవడం గమనార్హం.

### ఏయే అంశాల ఆధారంగా స్కోర్‌ను నిర్ణయించారంటే...

**ఏఐ**

టాప్ మోడల్స్ కచ్చితత్వం, డేటా, ఆల్గరిథమ్స్, కంప్యూటింగ్ పవర్, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు.

**బయోటెక్నాలజీ**

జన్యు ఇంజనీరింగ్, ఔషధాల తయారీ, వ్యాక్సిన్ పరిశోధన, వ్యవసాయ సాంకేతికత, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, భద్రత, ఆర్థిక వనరులు.

**సెమీకండక్టర్స్**

అసెంబ్లింగ్, టెస్టింగ్, ఎక్విప్‌మెంట్, తయారీ-ఫ్యాబ్రికేషన్ , చిప్ డిజైన్ - టూల్స్, ప్రత్యేక ముడిపదార్థాలు-వేఫర్స్, నియంత్రణ, అంతర్జాతీయంగాస్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు.

**స్పేస్**

రిమోట్ సెన్సింగ్, టెలికమ్యూనికేషన్ ్స, పొజిషనింగ్-నావిగేషన్ -టైమింగ్, సైన్ ్స- అంతరిక్ష పరిశోధన, దేశీయంగా అంతరిక్ష ప్రయోగ సామర్థ్యం, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు

**క్వాంటమ్**

క్వాంటమ్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్ , సెన్సింగ్,ప్రభుత్వ విధానాలు, అంతర్జా తీయంగా స్థానం, మానవ వనరులు, భద్రత, ఆర్థిక వనరులు.

# రోదసిలోకి శుభాన్షు శుక్లా

## ఘనంగా రెండో అడుగు

## రెండో భారతీయునిగా రికార్డు



న్యూఢిల్లీ: భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12 గంటలు దాటి ఒక నిమిషం. అమెరికాలో ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్. పదేపదే వాయిదాల అనంతరం, దేశమంతా ఊపిరి బిగబట్టి మరీ ఎదురుచూస్తున్న చరిత్రాత్మక క్షణాలు ఎట్టకేలకు రానే వచ్చాయి. యాగ్జియం-4 మిషన్ వాణిజ్య మిషన్‌ను వెంట తీసుకుని స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటికే యాగ్జియం-4 క్యాప్సూల్ రాకెట్ నుంచి విడివడింది. మొత్తమ్మీద 10 నిమిషాల్లోనే భూమికి 200 కి.మీ. ఎగువ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. మిషన్ పైలట్‌గా 140 కోట్ల పై చిలుకు భారతీయుల ఆకాంక్షలను మోసుకుంటూ మన వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా (39) సగర్వంగా రోదసిలోకి ప్రవేశించారు. రాకేశ్ శర్మ తర్వాత 41 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం అంతరిక్షంలో అడుగు పెట్టిన రెండో భారతీయునిగా నిలిచారు. మర్చిపోలేని ఆ క్షణాలను రోదసి నుంచే దేశవాసులందరితో పంచుకుని మురిసిపోయారు. 'ప్రియమైన నా దేశవాసులారా! నమస్తే' అంటూ భుజాన త్రివర్ణ పతాకం ధరించి భావోద్వేగానికి లోనయ్యారు. అంతరిక్ష ప్రవేశ యాత్ర అద్భుతంగా సాగిందంటూ సంభ్రమాశ్చర్యాల నడుమ పేర్కొన్నారు. జైహింద్, జై భారత్ అంటూ రోదసి సాక్షిగా నినదించారు. శుభాన్షు స్వస్థలం లఖ్‌నవూ నుంచి ప్రయోగాన్ని ఆద్యంతం వీక్షించిన ఆయన తల్లిదండ్రులు ఆనందాశ్రువులు రాల్చారు. తమ కుమారుడు చరిత్ర సృష్టించాడంటూ పరవశించిపోయారు. కేంద్ర మంత్రివర్గం ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో సమావేశమై శుభాన్షు ఘనతను ప్రస్తుతించింది. దేశపతాకను ఆయన అత్యున్నత స్థాయిలో రెపరెపలాడించారంటూ ప్రశంసించింది. రాజకీయ తదితర రంగాల ప్రముఖులు తదితరుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అంతరిక్షంలో 28 గంటల ప్రయాణం అనంతరం యాగ్జియం-4 మిషన్ భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం దాదాపు 4:30 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానం అవనుంది. అనంతరం మరో ముగ్గురు సహచర వ్యోమగాములు మిషన్ కమాండర్, నాసా ఆస్ట్రోనాట్ పెగ్గీ విట్సన్, మిషన్ స్పెషలిస్టులు స్లవోస్ ఉజ్నాన్‌స్కీ విస్నియెవ్‌స్కీ (పోలండ్), టైబర్ కపు (హంగరీ)తో కలిసి శుభాన్షు ఐఎస్ఎస్‌లోకి ప్రవేశిస్తారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారతీయునిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు. యాగ్జియం-4 ఇస్రో, నాసా సంయుక్త మద్దతుతో రూపొందిన వాణిజ్య అంతరిక్ష యాత్ర.

### మిషన్ గ్రేస్ మిస్టర్ శుక్స్

ఐఎస్ఎస్‌లో ఉన్నంతకాలం శుభాన్షును శుక్స్ అనే సంకేత నామంతో పిలవనున్నారు. అలాగే తమ యాగ్జియం-4 వ్యోమనౌకకు కూడా వ్యోమగాములు నలుగురూ గ్రేస్ అని పేరు పెట్టుకున్నారు. విజయవంతంగా అంతరిక్షంలో చేరిన అనంతరం వారు ఈ మేరకు వెల్లడించారు. "ఓపికతో వేచి చూసేవారికి అంతా మంచే జరుగుతుంది. గ్రేస్ సిబ్బంది తొలి యాత్రను దేవుడు అన్నివిధాలా వెంట ఉండి నడిపించు గాక" అంటూ యాగ్జియం-4 బృందానికి స్పేస్ ఎక్స్ శుభాకాంక్షలు తెలిపింది.

వందేమాతరం నుంచి...

### 'యూ హి చలా చల్' దాకా

అంతరిక్ష యాత్రకు బయల్దేరే ముందు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడానికి, ప్రశాంతంగా ఉండటానికి వ్యోమగాములు తమకు నచ్చిన సంగీతాన్ని, పాటలను ఆస్వాదించడం ఆనవాయితీ. అలా యాగ్జియం-4 యాత్రకు బయల్దేరే ముందు శుభాన్షు హృతిక్ రోషన్ హీరోగా నటించిన 'ఫైటర్' సినిమాలోని తనకెంతో ఇష్టమైన వందేమాతరం పాటను విన్నారు. ఐఎస్ఎస్‌లో ఆస్వాదించేందుకు వీలుగా పలు పాటలతో కూడిన ప్లే లిస్ట్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులో షారుక్ ఖాన్ నటించిన 'స్వదేశ్' సినిమాలోని సూపర్‌హిట్ రోడ్డు పాట 'యూ హి చలా చల్ రాహీ, కిత్నీ హసీం హై ఏ దునియా (అలా సాగిపో యాత్రికా, ఈ ప్రపంచమెంత అందమైనదో!) తదితర పాటలు అందులో ఉన్నాయి. ప్రయోగానికి ముందు శుభాన్షు ఎక్స్ పోస్టులో ఈ మేరకు వెల్లడించారు. యాదృచ్ఛికంగా స్వదేశ్ సినిమాలో షారుక్ కూడా నాసా సైంటిస్టు కావడం విశేషం.

### చిన్ననాటి కల సాకారం!

గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా. అంతరిక్షంలో ప్రవేశించి, ఐఎస్-ఎస్‌లో అడుగుపెట్టబోతున్న ఆయన పేరు దేశమంతటా మార్మోగిపోతోంది. మానవసహిత అంతరిక్ష యాత్ర దిశగా భరత జాతి కంటున్న ఎన్నో ఏళ్ల కలకు ఎట్టకేలకు రెక్కలు తొడిగిన ఆయన, ఆ క్రమంలో తన చిన్ననాటి కలను కూడా విజయవంతంగా నెరవేర్చుకున్నారు. రాకేశ్ శర్మ అంతరిక్షంలో కాలుమోపిన ఏడాదికి, అంటే 1985లో ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో శుభాన్షు జన్మించారు. బాల్యంలో ఒక ఎయిర్ షో చూసినప్పటి నుంచే ఆకాశంపై మనసు పారేసుకున్నారు. విమానాలు, వాటి వేగం, వాటి శబ్దాలు తన బుల్లి మనసులో శాశ్వతంగా తిష్ట వేసుకుపోయాయి. పైలట్ కావాలని అప్పుడే తీర్మానించుకున్నారాయన. నేషనల్ డిఫెన్స్ అకాడెమీలో చేరి తన కల నిజం చేసుకున్నారు. 2006లో భారత వాయుసేనలో చేరారు. పదేళ్ల పై చిలుకు కెరీర్‌లో 2 వేల గంటల పైచిలుకు ఫ్లయింగ్ అవర్స్ అనుభవం ఆయన సొంతం. సుఖోయ్-30 ఎంకేఐ, మిగ్-29తో పాటు జాగ్వార్, డోర్నియర్-228 వంటి పలు యుద్ధ విమానాలు నడిపారు. ప్రస్తుతం గ్రూప్ కెప్టెన్‌గా చేస్తున్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి ఏరోస్పేస్‌లో ఎంటెక్ చేశారు. 2027లో ఉద్దేశించిన గగన్‌యాన్ మిషన్ కోసం 2019లో కేంద్రం ఎంపిక చేసిన నలుగురు ఆస్ట్రోనాట్ల బృందంలో శుభాన్షు ఒకరు. అంతరిక్ష యాత్ర నిమిత్తం తొలుత బెంగళూరులో, తర్వాత రష్యాలో గగారిన్ కాస్మోనాట్ శిక్షణ కేంద్రంలో కఠోరమైన శిక్షణ పొందారు. యాగ్జియం-4 మిషన్‌కు పైలట్‌గా కీలక బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఏకాగ్రత, సునిశిత బుద్ధి తిరుగులేనివని సహచర వ్యోమగాములు కూడా కితాబిచ్చారు.

### అలా ఎన్‌డీఏలోకి

శుభాన్షు పేరు ఇప్పుడిలా దేశమంతా మారుమోగుతోందంటే ఆయన ఎన్‌డీఏలో చేరి వాయుసేన పైలట్ కావడమే ప్రధాన కారణం. అయితే ఎన్‌డీఏలో శుభాన్షు ప్రవేశం అనుకోకుండా జరిగిందని ఆయన తండ్రి గుర్తు చేసుకున్నారు. "శుభాన్షు స్కూల్‌మేట్స్ ఎన్‌డీఏ పరీక్ష రాసేందుకు దరఖాస్తు ఫారాలు తీసుకొచ్చారు. కానీ వారిలో ఒకరికి వయోపరిమితి దాటిపోయింది. దాంతో శుభాన్షును రాస్తావా అని అడిగాడు. మావాడు వెంటనే సరేనన్నాడు. అలా పరీక్ష రాసి ఎన్‌డీఏకు సెలక్టయ్యాడు" అంటూ వివరించారు. తమకైతే శుభాన్షు సివిల్స్ రాసి కలెక్టర్ కావాలని ఉండేదని వెల్లడించారు.

### తల్లిదండ్రుల ఆనంద నృత్యం

శుభాన్షు అంతరిక్షయాత్రను వీక్షించి ఆయన తల్లిదండ్రులు ఉప్పొంగిపోయారు. యాగ్జియం-4 ప్రయోగాన్ని లఖ్‌నవూలో శుభాన్షు విద్యాభ్యాసం చేసిన సిటీ మాంటెసోరీ స్కూల్లో ప్రత్యక్షప్రసారం ద్వారా వారు వీక్షించారు. యాత్ర విజయవంతం కాగానే తోటివారందరితో కలిసి భాంగ్రా నృత్యం చేస్తూ ఆనందం పంచుకున్నారు. ప్రాంగణమంతా చప్పట్లతో, 'హిప్ హిప్ హుర్రే', 'భారత్‌మాతా కీ జై' నినాదాలతో మార్మోగిపోయింది. తమకివి మరపురాని క్షణాలని శుభాన్షు తండ్రి శంభూ శుక్లా అన్నారు. "ఇవి ఆనందాశ్రువులు. ఇంతకన్నా మాట్లాడేందుకు నాకు మాటలే రావడం లేదు" అని తల్లి ఆశా చెప్పారు. తన కొడుకు ఇలాంటి ఘనత సాధిస్తాడని ముందే తెలుసన్నారు. యాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ ప్రయోగానికి ముందు కుమారునికి ఆమె వర్చువల్‌గా చక్కెర కలిపిన పెరుగు తినిపించి నోరు తీపి చేశారు. తమ విద్యార్థి భారత కీర్తిని అంతరిక్షం దాకా చేర్చాడంటూ స్కూలు టీచర్లు తదితరులు కూడా హర్షం వెలిబుచ్చారు.

### నాడు 'సారే జహా సే అచ్ఛా'

స్క్వాడ్రన్ లీడర్ రాకేశ్ శర్మ తర్వాత రోదసిలోకి ప్రవేశించిన రెండో భారతీయునిగా శుభాన్షు శుక్లా నిలిచారు. సోవియట్ యూనియన్ సల్యూట్-7 స్పేస్ మిషన్‌లో భాగంగా రాకేశ్ శర్మ 1984లో 8 రోజుల పాటు అంతరిక్ష యాత్ర చేయడం తెలిసిందే. అక్కడినుంచి భూమి ఎలా కన్పిస్తోందన్న అప్పటి ప్రధాని ఇందిర ప్రశ్నకు బదులుగా 'సారే జహా సే అచ్ఛా' అంటూ రాకేశ్ శర్మ ఇచ్చిన భావోద్వేగపూరిత సమాధానంతో జాతి యావత్తూ ఉప్పొంగిపోయింది.

### ప్రయోగానికి ముందూ సమస్యలే

యాగ్జియం-4 ప్రయోగ వేళ సమీపించగానే సహచర వ్యోమగాములతో కలిసి శుభాన్షు నెల రోజుల క్వారెంటైన్ నుంచి బయటికొచ్చారు. ఒక్కొక్కరుగా వ్యోమనౌకలోకి ప్రవేశించారు. రాకెట్ తాలూకు ఒక తీగ వేలాడుతుండటంతో పాటు పలు సమస్యలను గమనించి అప్పటికప్పుడు సరిచేశారు. మే 29న జరగాల్సిన ఈ ప్రయోగం రాకెట్ సమస్యలతో పదేపదే వాయిదా పడుతూ వచ్చింది.

### 14 రోజులు, 60 ప్రయోగాలు

శుభాన్షు తన ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో 14 రోజుల పాటు గడుపుతారు. ఈ సందర్భంగా భారరహిత స్థితిలో వారు దాదాపు 60 ప్రయోగాలు నిర్వహిస్తారు. వాటిలో ఆహారం, పౌష్టికత సంబంధిత ప్రయోగాలు కూడా ఉన్నాయి. వాటిని నాసో మద్దతుతో ఇస్రో, కేంద్ర బయోటెక్నాలజీ శాఖ రూపొందించాయి. శుభాన్షు కోసం ఇస్రో ఏడు ప్రయోగాలను సిద్ధం చేసి ఉంచింది. సూక్షభార స్థితిలో మెంతులు, పెసలు ఎలా మొలకెత్తుతాయో ఆయన పరీక్షించి చూడనున్నారు.

### ప్రధానితో, పిల్లలతో మాటామంతి

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి ప్రధాని మోదీతో శుభాన్షు మాటామంతి జరపనున్నారు. అలాగే పలు స్కూళ్లకు చెందిన విద్యార్థులతో పాటు అంతరిక్ష రంగ నిపుణులు, సంస్థల సీఈఓలు, దిగ్గజాలతో కూడా ఆయన తన అనుభవాలను పంచుకుంటారు.

### క్యారెట్ హల్వా, మామిడి రసం

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) భారతీయ వంటకాల ఘుమఘుమలాడనుంది. భారత పాక ప్రావీణ్యానికి అద్దం పట్టే కూరలు, అన్నం, మామిడి రసం వంటివాటిని శుభాన్షు ఐఎస్-ఎస్‌కు వెంట తీసుకెళ్లారు. "తనకు క్యారెట్, పెసరపప్పు హల్వా అంటే చాలా ఇష్టం. వాటితోపాటు మరెన్నో మా ఇంటి రుచులను వెంట తీసుకెళ్లాడు. తోటి వ్యోమగాములకు కూడా రుచి చూపిస్తానని చెప్పాడు" అని శుభాన్షు సోదరి శుచి తెలిపా రు. ఇతర వ్యోమగాములు పప్రికా పేస్ట్ (హంగరీ), ఫ్రీజ్-ఫ్రైడ్ పైరోజీస్ (పోలండ్) వంటి వంటకాలను తమతో పాటు తీసుకెళ్లారు.

### నింగిని నెగ్గి, తారలు తాకి

### శుభాన్షుకు వాయుసేన అభినందనలు

యాగ్జియం-4 మిషన్‌ను భారత్‌కు ఓ అద్వితీయానుభూతిగా వాయుసేన అభివర్ణించింది. "వాయుసేన యోధుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా చరిత్రాత్మక అంతరిక్ష యాత్రకు శ్రీకారం చుట్టారు. నింగిని నెగ్గుతూ తారల్ని తాకుతూ దేశ గౌరవాన్ని, ప్రతిష్టను తనతోపాటు సగర్వంగా అంతరిక్షంలోకి మోసుకెళ్లారు" అంటూ అభినందించింది. ఆయన ప్రొఫైల్ ఫొటోను షేర్ చేసింది. 'నీలిదుస్తుల్లో (వాయుసేన యూనిఫాంను ఉద్దేశించి) శిక్షణ, చుక్కలకేసి పయనం' అంటూ అందమైన క్యాప్షన్ జోడించింది. 'ఈ అద్భుత యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాం' జాతీయ పతాకంలోని మూడు రంగులతో కూడిన అక్షరాలతో మరో సందేశాన్ని పోస్టు చేసింది.

### కేంద్ర మంత్రివర్గం అభినందనలు

### దేశ ఆకాంక్షలను మోసుకెళ్లారు: మోదీ

యాగ్జియం-4 మిషన్ విజయవంతం కావడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. 140 కోట్ల పై చిలుకు భారతీయుల ఆశలు, ఆకాంక్షలను శుభాన్షు తనతో పాటు అంతరిక్షంలోకి మోసుకెళ్లారన్నారు. "ఐఎస్ఎస్‌లో అడుగు పెట్టిన తొలి భారతీయునిగా నిలవనున్న గ్రూప్ కెప్టెన్ శుక్లాకు, ఇతర వ్యోమగాములకు శుభాభినందనలు" అంటూ ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆయన సారథ్యంలో కేంద్ర మంత్రివర్గం సమావేశమై శుభాన్షుకు అభినందనలు తెలిపింది. యాగ్జియం-4 యాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించింది. ఈ మేరకు మంత్రివర్గం ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర సమాచార ప్రసార మంత్రి అశ్వినీ వైష్ణవ్ చదివి విన్పించారు.


### సగర్వంగా ఆకాశాన్ని ముద్దాడారు: ఖర్గే

శుభాన్షు సగర్వంగా ఆకాశాన్ని ముద్దాడారంటూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గేఅభినందించారు. ఆయన యాత్ర సఫలమవాలన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
శుక్రవారం - 27 - జూన్ - 2025

# జస్ట్ ఎంజాయ్ బాస్..
## కంగారు ఎందుకు అంటున్న ముద్దుగుమ్మ





ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండటం తప్పు లేదు గానీ.. ఆ గోలలో పడి పర్సనల్ లైఫ్ ఎంజాయ్ చేయడం మరిచిపోతుంటారు హీరోయిన్లు. అవకాశాలు వస్తున్నాయి కదా అని.. అస్సలు రెస్ట్ తీసుకోరు. కానీ తాను మాత్రం ఆ టైప్ కాదంటున్నారు జాన్వీ కపూర్. లండన్ వీధుల్లో ఈ భామ రచ్చకు సోషల్ మీడియా అంతా షేక్ అయిపోతుంది.

చేసిందే ఒక్క .. కానీ తెలుగులో కావాల్సినంత గుర్తింపు తెచ్చుకున్నారు జాన్వీ కపూర్. దేవర లో తంగం పాత్రతో బాగానే చేరువయ్యారు ఈ బ్యూటీ. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది లో నటిస్తున్నారు. బాలీవుడ్ కంటే తెలుగులోనే ఈ భామకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. పెద్దితో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో చేరిపోవాలని చూస్తున్నారు జాన్వీ. పెద్ది సెట్స్‌పై ఉండగానే.. అల్లు అర్జున్, అట్లీ లోనూ జాన్వీకి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. ఇందులో మృణాళ్, దీపికతో కలిసి నటించబోతున్నారు జాన్వీ. మరోవైపు హిందీలోనూ బిజీగానే ఉన్నారు ఈ భామ. కెరీర్‌లో ఇంత బిజీగా ఉన్నా.. పర్సనల్ లైఫ్ మాత్రం మిస్ అవ్వరు ఈ బ్యూటీ. తాజాగా

లండన్‌లో చెల్లి ఖుషీ, బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహారియాతో కలిసి ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు జాన్వీ.కొన్నేళ్లుగా శిఖర్ పహారియాతో డేటింగ్ చేస్తున్నారు జాన్వీ. ఈ మధ్య ప్రియుడుతో కలిసి లండన్ వెళ్లారు జాన్వీ. ఈ ఇద్దరి ఫోటోలు వైరల్ అవుతున్నాయిప్పుడు. ఓవైపు లతో బిజీగా ఉంటూనే.. మరోవైపు పర్సనల్ లైఫ్‌కి ఇవ్వాల్సిన టైమ్ ఇస్తున్నారు జాన్వీ. ఈ బ్యాలెన్సింగ్ చాలా మంది హీరోయిన్లకు రాదు.. అందులో త్వరగానే ఆరితేరిపోయారు జాన్వీ కపూర్.




# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్





ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి

సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మి దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్- తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా వివాన్ అనే సినిమాలో కూడా తమన్నా నటిస్తోంది. ఇవి చేస్తూనే టాలీవుడ్, కోలీవుడ్ లో మరిన్ని సినిమాలను లైన్ లో పెట్టడానికి తమన్నా కథలు వింటూ చాలా బిజీగా ఉంటోంది.

# అందంతోనే కాదు..
## యాక్షన్‌తోనూ అదరగొడతారు



హీరోయిన్స్ అనగానే నటనతో పాటు.. గ్లామర్ సన్నివేశాలు, పాటల్లో నాజూకు స్టెప్పులు, వయ్యారాల తళుకులు.. చాలామందికి ఇవే గుర్తొస్తాయి. ఈ ట్రెండ్‌ను పక్కనబెట్టి యాక్షన్ చిత్రాలకు సై అంటూ ప్రేక్షకుల్ని అలరించేందుకు ముస్తాబవుతున్నారు. హీరోలకు ఏమాత్రం తీసిపోమంటూ పోరాటాలు చేస్తున్నారు. మరి ఆ నటీమణులు ఎవరు.. వాళ్ల వైలెంట్ సినిమాలేంటో ఈ మహిళా దినోత్సవం వేళ ఓ లుక్కేద్దాం

### ఘాటీగా అనుష్క


'మిస్ శెట్టి.. మిస్టర్ పొలిశెట్టి'లో అన్వి పేరుతో మాస్టర్ చెఫ్‌గా నవ్వులు పూయించారు అనుష్క . ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమైంది. క్రిష్ దర్శకత్వంలో 'ఘాటి' అంటూ పలకరించబోతున్నారు. 'నేరస్తురాలిగా మారిన ఓ బాధితురాలి కథ' అంటూ ఈ చిత్ర బృందం కథను పరిచయం చేస్తూ ఓ వీడియో విడుదల చేసింది. ఇందులో అనుష్క వైలెంట్‌గా కనిపించింది. కథానాయిక జీవితంలోని కఠినమైన కోణాల్ని ఆవిష్కరించే ఈ కథకి మానవత్వం, మనుగడ, విముక్తి తదితర అంశాల్ని మేళవించి ఓ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నారు. ఏప్రిల్ 18న విడుదల కానుంది.

### రక్కాయిగా నయనతార



అందాల తార నయనతార ఎలాంటి కథలోనైనా ఆకట్టుకుంటూ అలరిస్తుంది. ఇప్పుడు కుమార్తె కోసం పోరాటం చేసేందుకు రెడీ అయ్యింది. కూతురే తన ప్రపంచంగా బతుకుతున్న ఓ తల్లి.. ఆ బిడ్డ ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసి.. మృగాళ్లను ఎదుర్కొనేందుకు యుద్ధానికి సిద్ధమంది. ఒక చేతిలో కొడవలి, మరోవైపు బల్లెం పట్టుకుని భీకరంగా పోరాడేందుకు ముందుకు దూకింది. మరి ఆమె కథేంటి? తన కూతురుకు వాటిల్లిన ముప్పేంటో తెలుసుకోవాలంటే సెంథిల్ నల్లసామి తెరకెక్కిస్తున్న 'రక్కాయి' చూడాల్సిందే. ఏప్రిల్ 14న ఈ చిత్రం వచ్చే అవకాశం ఉంది

### రివాల్వర్ రీటాతో కీర్తిసురేశ్



ఒకవైపు గ్లామర్ పాత్రలు చేస్తూనే... మరోవైపు కథానాయిక ప్రాధాన్యమున్న కథలతోనూ అలరిస్తున్నారు కీర్తిసురేశ్ . రివాల్వర్ పట్టుకొని దొంగలతో యుద్ధానికి రెడీ అయింది ఈ భామ. రివాల్వర్ రీటా అనే యాక్షన్ సినిమాలో రా ఏజెంట్‌గా కనిపించనుంది. అసలు కీర్తి రివాల్వర్ రీటాగా మారడానికి కారణమేంటో తెలియాలంటే మార్చి 30న విడుదలయ్యే ఈ సినిమా చూడాల్సిందే.

### మా ఇంటి బంగారంగా సమంత



వరుస యాక్షన్ కథలతో స్క్రీన్‌పై కనిపించి జోష్ పెంచుతోంది సమంత . ఇటీవలే యాక్షన్ సిరీస్ 'సిటడెల్: హన్నీబన్నీ'తో వావ్ అనిపించింది. ఇప్పుడు మరో విభిన్నమైన కథతో సొంత నిర్మాణ సంస్థలో ఓ యాక్షన్ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఓ గృహిణి తుపాకీ పట్టుకొని పోరాటం చేస్తే ఎలా ఉంటుందో 'మా ఇంటి బంగారం'లో చూపనుంది. మరి ఈ గృహిణి కథేంటి? ఎందుకు అంత వైలెంట్‌గా మారిందో తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే. సామ్ టైటిల్ మినహా దర్శకుడు, సాంకేతిక బృంద వివరాలు పంచుకోలేదు. తన నిర్మాణ సంస్థ 'ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్'పై రూపొందుతున్న తొలి చిత్రమిదే కావడం విశేషం. వీళ్లే కాదు.. గతంలోనూ చాలామంది నటీమణులు యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను అలరించారు. బాలీవుడ్‌లోనూ యాక్షన్ చిత్రాల్లో హీరోయిన్‌లు ఔరా అనిపించారు. ఇప్పటివరకు బీటౌన్‌లో ఎంతోమంది యాక్షన్ సన్నివేశాల్లో సత్తా చాటారు. కృతి సనన్ (హీరోపంతి), దీపికా పదుకొణె (పఠాన్), కత్రినా కైఫ్ (ఏక్ థా టైగర్), తాప్సీ (నామ్ షబానా), రాణీ ముఖర్జీ (మర్దానీ 2), సోనాక్షి సిన్హా (అకీరా)ల్లో యాక్షన్ మోడ్‌లో అదరగొట్టారు.

# రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టేలా అమ్మడి ప్లాన్..?



కన్నడ పరిశ్రమలో ఆరేళ్ల క్రితమే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది అందాల భామ రుక్మిణి వసంత్. హిందీలో అప్ స్టార్స్ అనే సినిమాలో ఎన్.జి.ఓ గర్ల్ గా కనిపించిన రుక్మిణి కన్నడలో బర్బల్ ట్రియాలజీ కేస్ 1 ఫైండింగ్ వజ్రముని సినిమాలో నటించింది. ఆ సినిమాలో రుక్మిణిని చూసి రక్షిత్ శెట్టి సప్త సాగరాలు దాటి సినిమాలో ఛాన్స్ పట్టేసింది. సప్త సాగరాలు దాటి రెండు భాగాల్లో రుక్మిణి వసంత్ యాక్టింగ్ అదరగొట్టేసింది. సినిమాలో ఆమెను చూసిన యూత్ ఆడియన్స్ అంతా ఆమెకు ఫిదా అయ్యారు. సప్త సాగరాలు దాటి సినిమా తర్వాత రుక్మిణి వసంత్ సౌత్ ఆడియన్స్ కి హాలిలిట్ ఫేవరెట్ అయ్యింది. అమ్మడికి వరుసగా ఇతర భాషల నుంచి ఛాన్స్ లు వస్తున్నాయి. ఇప్పటికే తమిళ్ లో విజయ్ సేతుపతితో ఏస్ సినిమా చేసిన రుక్మిణి వసంత్ శివ కార్తికేయన్ తో మదరాసి సినిమాలో కూడా అవకాశం అందుకుంది. ఇక తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో వచ్చినా ఆ సినిమా ఎవరు పట్టించుకోలేదు. లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. నీల్ తో సినిమా అది కూడా ఎన్టీఆర్ లాంటి స్టార్ తో ఛాన్స్ అంటే అది మామూలు విషయం కాదు. తప్పకుండా రుక్మిణి సౌత్ సినిమాల్లో తన ఇంపాక్ట్ గట్టిగా చూపించేలా ఉందని అనిపిస్తుంది. తనకు యూత్ ఆడియన్స్ లో ఏర్పడిన క్రేజ్ చూస్తే సరిగ్గా ఒక్క బ్లాక్ బస్టర్ పడితే ఇక అమ్మడిని తీసుకెళ్లి టాప్ ప్లేస్ లో పెట్టేలా ఉన్నారు. ఆల్రెడీ కన్నడ నుంచి వచ్చి రష్మిక టాలీవుడ్ ని మాత్రమే కాదు పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ సెన్సేషన్ గా మారింది. ఇక ఇప్పుడు రష్మిక తర్వాత రుక్మిణి అదే రేంజ్ ఫాం కొనసాగించాలని చూస్తుంది. రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టే ప్లానింగ్ లో భాగంగానే రుక్మిణి స్టార్ ఛాన్స్ లు పట్టేస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా తప్పకుండా రుక్మిణికి ఆ ఛాన్స్ ఉందనే అనిపిస్తుంది. రుక్మిణి వసంత్ చేస్తున్న ఎన్టీఆర్ సినిమా బ్లాక్ బస్టర్ కొడితే మాత్రం అమ్మడికి ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు. ఇదే కాదు మరో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ కూడా లైన్ లో ఉన్నట్టు తెలుస్తుంది.



# ట్రెండింగ్‌లో యానిమల్ బ్యూటీ త్రిప్తి..
## కలిసొచ్చే కాలం అంటే ఇదేనేమో




సందీప్ రెడ్డి వంగా స్పిరిట్‌లో హీరోయిన్‌గా ఛాన్స్ దక్కించుకున్నారు త్రిప్తి దిమ్రి. సందీప్ రెడ్డి వంగా స్పిరిట్‌లో హీరోయిన్‌గా ఛాన్స్ దక్కించుకున్నారు త్రిప్తి దిమ్రి. అదృష్టం అంటే ఇదేనంటూ, గతంలో ఆమె ఈ ప్రాజెక్టు గురించి చెప్పిన విషయాలను గుర్తుచేసుకుంటున్నారు నెటిజన్లు. యానిమల్ ప్రమోషన్లలో ఉన్న త్రిప్తికి... సందీప్‌రెడ్డి వంగా నెక్స్ట్ ప్రాజెక్ట్ స్పిరిట్‌లో మీరున్నారట కదా అనే క్వశ్చన్ ఎదురైంది. అంత పెద్ద ప్రాజెక్టులో ఉండాలనుకోవడం అత్యాశే అవుతుంది. అయినా బ్యాక్ టు బ్యాక్ నాకు సందీప్ అవకాశాలు ఎందుకిస్తారు? అసలుఉ ఇస్తారా? అని ఎదురుప్రశ్నించారు త్రిప్తి. ఇప్పుడు ఈ విషయాన్నే రీకాల్ చేసుకుంటున్నారు నెటిజన్లు. ఆమె ఊహల్లో కూడా లేని విషయం నిజమైంది. కలిసొచ్చే కాలం అంటే ఇదేనంటూ మాట్లాడుకుంటున్నారు. అంతే కాదు, త్రిప్తికి నచ్చిన హీరోయిన్ గురించి కూడా డిస్కషన్ మొదలుపెట్టేశారు. తనకు దీపిక పదుకోన్ అంటే చాలా ఇష్టమని ఇంతకు ముందు చెప్పారు త్రిప్తి. దీపిక లు చూసి, ఆమెలా హెయిర్ కట్ చేయించుకునేదాన్ననీ అన్నారు. ఆ మాటలన్నీ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. సంకల్పం, స్వయంకృషితో త్రిప్తి చాలా ఎదిగారంటూ ప్రశంసిస్తున్నారు. స్పిరిట్‌లో ప్రభాస్ పక్కన దీపిక చేయాల్సిన రోల్‌లో త్రిప్తి నటిస్తున్న విషయం తెలిసిందే.



స్పిరిట్ రిలీజ్ అయ్యి, రిజల్ట్ వచ్చేదాకా ట్రెండింగ్‌లోనే ఉంటుంది త్రిప్తి దిమ్రి పేరు. అంతకు మించి మారుమోగిపోతుంది దీపిక పదుకోన్ పేరు. సెట్ అయిన కాంబినేషన్ల కన్నా, కాన్‌ఫ్లిక్ట్ వచ్చిన సందర్భాలను గట్టిగా గుర్తుంచుకుంటారు మనవారు.

# లెజెండరీ నటి పాత్రకు కియారా న్యాయం చేయగలదా?





బాలీవుడ్ ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టింది. 'సాహిబ్ బివి ఔర్ గులాం', 'దిల్ ఏక్ మందిర్', 'ఫూల్ ఔర్ పత్తర్', 'పకీజా' లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది. తెరపై ప్రతి పాత్రలోనూ తన ఆత్మను, మనసును అంకితం చేసింది మీనా కుమారి. కానీ జీవితాంతం ప్రేమ కోసమే పోరాడింది. తనకంటే 37 సంవత్సరాలు పెద్దవాడైన చిత్రనిర్మాత కమల్ అమ్రోహిని వివాహం చేసుకుంది. కానీ అప్పటికే అతడికి పెళ్లైపోయింది. ఈ పెళ్లితో ఆమె జీవితాన్నే కోల్పోయింది. జీవితంలో దుఃఖం, వేదన తప్ప మరేమి దక్కలేదు. పకీజా సినిమాకు దర్శకత్వం వహిం చింది కమల్ ఆమ్రోహీ. పకీజా రిలీజ్ కు 15 ఏళ్లు పట్టడానికి కారణం కూడా వారిమధ్య సంబధం దెబ్బతినమేనని నివేదికలు చెబుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఇద్దరు విడాకులతో వేరయ్యారు. అటుపై మద్యానికి బానిసై ఆరోగ్యం క్షిణించి సినిమా విడుదలైన రెండు నెలలకు 37 ఏళ్ల వయసులోనూ కన్ను మూసింది. నటిగా 90 చిత్రాలకు పైగా చేసింది. కమల్ ఆమ్రోహీ కుటుంబం ఇప్పుడామె బయోపిక్ తో ఘనమైన నివాళి అర్పించాలని చూస్తోంది. ఇప్పటికే మీనా కుమారి పాత్రకోసం కియారా అద్వారిని ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. మీనా పాత్రకు కియారా అన్ని రకాలుగా సరిపోతుంది అన్న భావన వ్యక్తమవుతోంది. మరి ఆమె ఎంట్రీ వాస్తవం ఎంతో తెలియాలి. ఈ బయోపిక్ లో నటిస్తే గనుక కియారా అద్వాణీ ఇమేజ్ మారి పోతుంది. నటిగా సరికొత్త ప్రయాణానికి ఆస్కారం ఉంటుంది. అయితే ఈ పాత్రకు కియారా సరిపోతుందా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఎంపిక కరెక్ట్ కాదనే వాదనా తె రపైకి వస్తోంది.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.